Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 25 | పేజీలు 8 | వెల : 5 | గురువారం 10 జూలై 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

# మామిడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం

కనీస ధరలు చెల్లించకుండా మోసం

ఏ పంటకూ గిట్టుబాటు ధరలు రావా

రైతులు రాకుండా ఆంక్షలు విధించడమేంటి

బంగారుపాళ్యం పర్యటనలో మండిపడ్డ జగన్

రైతులు ఇక్కడికి రాకుండా బెదిరించారని.. చివరకు టూవీలర్లపై వచ్చిన వారిని కూడా అడ్డుకున్నారన్నారు. ఇక్కడికి కేవలం 500 మంది మాత్రమే రావాలని ఎందుకు అన్నారు. ఎందుకీ ఆంక్షలు అని ప్రశ్నించారు. అయినా ఇక్కడికి వేల మంది రైతులు వచ్చి, వారి ఆవేదన చెప్పకున్నారని.. ఏ పంటకు కనీస గిట్టుబాటు- ధర లేదన్నారు. వరికి కూడా ధర లేదని.. కనీసం రూ.300కు తక్కువకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు.




## కర్నాటక సిఎం మార్పు ఊహాగానాలు



**న్యూఢిల్లీ:** సిఎం మార్పుపై ఊహాగానాలు చెలరేగుతున్న వేళ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీని కలుసుకున్నారు. కర్ణాటకలో సీఎం మార్పు అంశంపై కొద్దిరోజులుగా పార్టీలో రాజకీయాలు వేడెక్కుతున్న నేపథ్యంలో డీకే సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రియాంకతో సమావేశంపై డీకేను అడిగినప్పుడు ఆయన మర్యాదపూర్వక భేటీ అని అన్నారు. ఐదేళ్ల పాటు- తానే ముఖ్యమంత్రిగా ఉంటానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల తేల్చిచెప్పారు. డీకే, తానూ కలిసి పనిచేస్తున్నామని, పార్టీ ఐక్యంగా ఉందని చెప్పారు.

# ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా కుట్రలు

వివిధ సంస్థలకు మెయిళ్లు పంపడంపై సిఎం సీరియస్

విచారణ జరిపిస్తామని కేబినేట్ భేటీలో వెల్లడి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా వివిధ సంస్థలకు ఈ మెయిల్స్ పెట్టడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. పెట్టుబడులు అడ్డుకునేలా వైసీపీ చేస్తున్న కుట్రలపై విచారణ చేయిస్తామని సీఎం ప్రకటించారు. బుధవారం నాడు అమరావతిలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ.. పెట్టుబడులు అడ్డుకునేలా ఆయా సంస్థకు మెయిల్స్ చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఏపీఎండీసీ జారీ చేసిన బాండ్లల్లో పెట్టుబడులు పెట్టొ-ద్దంటూ ఏకంగా 200 దేశ, విదేశీ కంపెనీలకు తప్పుడు ఈ మెయిళ్లు పెట్టారని ఆర్థిక మంత్రి పయ్యావుల సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీనే తమ పార్టీ సానుభూతిపరులతో ఈ మెయిళ్లు పెట్టించిందని సీఎంకు ఆధారాలు చూపించారు పయ్యావుల. తప్పులు చేసి.. ఆ తప్పులను ప్రత్యర్థుల మీదకు నెట్టేయడమనే కుట్రలను మొదటి నుంచి వైసీపీ అమలు చేస్తూనే ఉందన్నారు సీఎం. నిధులు రాకుండా తెర వెనుక అడ్డుకోవడం.. పథకాలు అమలు చేయడం లేదని ప్రజల్లో దుష్ప్రచారం చేయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మంత్రులకు ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా 200 కంపెనీలకు

ఈ మెయిళ్లు పెట్టడాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పలువురు మంత్రులు కోరారు.

దీనికి స్పందించిన సీఎం.. ఏపీ బ్రాండ్ దెబ్బ తీసేలా ఈ మెయిళ్లు పెట్టిన అంశంపై విచారణకు ఆదేశిస్తామన్నారు. మామిడి రైతుల విషయంలోనూ వైసీపీ ఇదే విధంగా తప్పుడు అంశాలను దుష్ప్రచారం చేస్తోందన్నా సీఎం. అమరావతికి నిధులు రాకుండా తప్పుడు ఫిర్యాదులు చేసిందని ఈ సందర్భంగా పలువురు మంత్రులు గుర్తు చేశారు.

## జగన్ రాజకీయ ర్యాలీలతో మోసం

విధ్వంసకర రాజకీయాలకు పెట్టింది పేరు

మామిడిరైతులపై మొసలి కన్నీరు

ప్రభుత్వం అండగా నిలిచిన తరవాత డ్రామాలు

మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు




చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో మామిడి రైతులు ఇబ్బందులు పడ్డారు. 2.5లక్షల టన్నుల తోతాపురి మామిడి ఉత్పత్తి జరిగింది. మామిడి ఉత్పత్తి బాగా పెరిగే సరికి ధర తగ్గింది. తోతాపురి మామిడిని పల్ప్ పరిశ్రమలే కొంటాయి. గతేడాది నిల్వలు ఉండటంతో ఆ పరిశ్రమలూ ఈసారి కొనలేదు. తోతాపురి మామిడిని రూ.12కు కొనాలని నిర్ణయించాం. రూ.8కు మామిడి కొనాలని ఆయా పరిశ్రమలకు చెప్పాం.

## గుజరాత్‌లో ఘోరప్రమాదం

వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు

9మంది మృతి..పలువురికి గాయాలు

నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి.




## అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం




దీంతో రైతులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) నుంచి ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1,000 కోట్లు- రుణం తీసుకోవడానికి అనుమతిస్తూ జులై 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుకోసం 790 ఎకరాల స్థల సేకరణ

హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ

మంచినీటి సరఫరాకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణ

ధాన్యం పాత బకాయిల చెల్లింపులకు రూ. 672 కోట్లు విడుదల

ఎపి కబినేటీ నిర్ణయాలు మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి

# జగన్‌తో కలసి తెలంగాణకు మరణ-శాసనం

ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు

జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కెసిఆర్

బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్

ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ వ్యాఖ్యలు

పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్

వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.








## ఆధ్యాత్మిక జీవనంతో పాటు..ప్రకృతి వ్యవసాయం

రాజకీయాల నుంచి తప్పకున్నాక అదే నా ప్రాధాన్యం

హోంమంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు




## నమీబియా పర్యటనలో మోడీ

ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

# జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం



హైదరాబాద్: గత పదేళ్లలో కెసిఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల పరయోజనాలు దెబ్బతీసారని అన్నారు. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమని అన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించు కోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెటేషన్ ఇచ్చారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. 1976లో బచావత్ ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసింది. మూడు రాష్ట్రాలకు 2130 టీఎంసీలు కేటాయించింది. ఉమ్మడి ఏపీ 811, కర్ణాటక 734, మహారాష్ట్రకు 585 టీ-ఎంసీలు కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ తర్వాత కేంద్రం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారు. ఎస్‌ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, పాలమూరు-రంగారెడ్డి, కోయిల్‌సాగర్, బీమా ప్రాజెక్టులు చేపట్టారు. ఉమ్మడి ఏపీలో 261 టీ-ఎంసీలతో ప్రాజెక్టులు చేపట్టినా పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టులు గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో న్యాయం జరిగేదన్నారు. ఆల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు వచ్చింది. తెలంగాణకు 575 టీఎంసీలు ఇవ్వాలని బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించాం. ఏపీకి 236 టీఎంసీలు ఇవ్వాలని - ట్రైబ్యునల్ ముందు తెలంగాణ వాదించింది. గత ప్రభుత్వం ఏపీకి 512, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని చెప్పింది. 2016లో అపెక్స్ కౌన్సిల్‌కు 66:34 శాతంపై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. 2025 మార్చిలో తెలంగాణకు 71శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని లేఖ రాశాం. తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణా జలాల్లో ఎక్కువ అన్యాయం జరిగింది. మల్యాల సామర్థ్యాన్ని 3850 నుంచి 6300 క్యూసెక్కులకు పెంచారు. 2017లో రాయలసీమకు రోజూ 1.09 టీఎంసీలు తీసుకొనే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుందని ఉత్తమ్ అన్నారు. 2020లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల నుంచి 92వేల క్యూసెక్కులకు ఏపీ పెంచుకుంది. జగన్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలపై ప్రగతి భవన్‌లో చర్చించారు. శ్రీశైలం నుంచి ఏపీకి అక్రమంగా కృష్ణా జలాల తరలింపునకు పునాదులు పడ్డాయి. రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే శ్రీశైలం, సాగర్ అవసరాలపై వినాశన ప్రభావం

ఉంటు-ంది. నాగార్జునసాగర్ ఆయకట్టు- పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. 2020లో ఏపీకి మేలు చేసేలా కుట్ర పూరిత చర్యలు చేపట్టారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ-ని గత ప్రభుత్వం కుట్రపూరితంగా వాయిదా వేసింది. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్లు పూర్తయ్యాక అపెక్స్ కౌన్సిల్ భేటీ-కి హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ- వాయిదా వేయక ముందే హాజరైతే బాగుండేది. రాయలసీమ టెండర్లపై కేంద్రం స్టే విధించేలా చర్యలు ఉండేవేమో.

రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్ల పక్రియ పూర్తికి గత ప్రభుత్వం సహకరించింది. 2019కి ముందే పాలమూరు పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి న్యాయం జరిగేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# నమీబియా పర్యటనలో మోడీ



న్యూఢిల్లీ:నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత మోడీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెరటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెరటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.



# జగన్ రాజకీయ ర్యాలీలతో మోసం

అమరావతి: రైతుల పరామర్శ పేరుతో విధ్వంసకర ర్యాలీలు చేయడం జగన్‌కే చెల్లాయని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మామిడి రైతుల సమస్యలపై రాజకీయం చేయడం జగన్‌కే చెల్లిందన్నారు. కర్నాకటలో 16 కి కిలో కొంటున్నారని అనడం పచ్చి అబద్ధమని అన్నారు.

బంగారుపాళ్యంలో హెలీప్యాడ్ నుంచి పర్యటన చేసే స్థలం వద్దకు ర్యాలీగా రావడంపై మండిపడ్డారు. హెలిప్యాడ్ వద్దకు 30 మందికి అనుమతిస్తే 300 మంది వచ్చారన్నారు. సీఎంగా పని చేసిన వ్యక్తి ఈ సమాజానికి ఎలాంటి మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. ముందు వేసుకున్న ప్లాన్ ప్రకారమే ర్యాలీలు చేస్తున్నారన్నారు. పోలీసులు, విలేకరులపైనా దాడులకు తెగబడుతున్నారన్నారు. మంత్రివర్గం సమావేశం అనంతరం సహచర మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. రాబోయే సమస్యలను ముందే ఊహించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో మామిడి రైతులు ఇబ్బందులు పడ్డారు. 2.5లక్షల టన్నుల తోతాపురి మామిడి ఉత్పత్తి జరిగింది. మామిడి ఉత్పత్తి బాగా పెరిగే సరికి ధర తగ్గింది. తోతాపురి మామిడిని పల్ప్ పరిశ్రమలే కొంటాయి. గతేడాది నిల్వలు ఉండటంతో ఆ పరిశ్రమలూ ఈసారి కొనలేదు. తోతాపురి మామిడిని రూ.12కు కొనాలని నిర్ణయించాం. రూ.8కు మామిడి కొనాలని ఆయా పరిశ్రమలకు చెప్పాం. ప్రభుత్వం తరఫున కిలోకు రూ.4 సాయం చేస్తామని చెప్పాం. అన్నమయ్య జిల్లాలో 99శాతం కొనుగోలు చేశాం. చిత్తూరు జిల్లాలో 80శాతం కొనుగోలు జరిగింది.. ఇంకా కొంటున్నాం అన్నారు. కావాలనే జగన్ మామిడి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులను ఆదుకున్నాక ఇప్పుడు పర్యటనలు చేయడం సరికాదు. ఐదేళ్ల పాటు ఎవరినీ పరామర్శించకుండా మమ్మల్ని అడ్డుకున్నారు.

# మామిడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం



చిత్తూరు:మామిడి రైతులను నిరంకుశంగా నియంత్రించారని.. మామిడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ సీఎం జగన్ అన్నారు. చిత్తూరు పర్యటనలో భాగంగా బంగారపాళ్యంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకు ఇక్కడికి వచ్చానని తెలిపారు. జగన్ వస్తున్నాడని తెలిసి, ఇక్కడ 2 వేల మంది పోలీసులను మోహరించి, రైతులను రానివ్వకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. రైతులు ఇక్కడికి రాకుండా బెదిరించారని.. చివరకు టూవీలర్లపై వచ్చిన వారిని కూడా అడ్డుకున్నారన్నారు. ఇక్కడికి కేవలం 500 మంది మాత్రమే రావాలని ఎందుకు అన్నారు. ఎందుకీ ఆంక్షలు అని ప్రశ్నించారు. అయినా ఇక్కడికి వేల మంది రైతులు వచ్చి, వారి ఆవేదన చెప్పుకున్నారని.. ఏ పంటకు కనీస గిట్టుబాటు-ధర లేదన్నారు. వరికి కూడా ధర లేదని.. కనీసం రూ.300కు తక్కువకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వరి, పెసర, జొన్న.. చివరకు మామిడి రైతులకు కూడా కనీస గిట్టుబాటు ధర రావడం లేదని.. ఒక్క మన రాష్ట్రంలో తప్ప, వేరే రాష్ట్రంలో అయినా కిలో మామిడి రూ.2కి దొరుకుతుందా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి నా సూటి ప్రశ్న. ఎందుకు ధర లేదు? అని జగన్ ప్రశ్నించారు. ఇదే మామిడికి మా ప్రభుత్వ హయాంలో కిలో రూ.22 నుంచి రూ.29 వరకు అమ్ముకున్నారని గుర్తు చేశారు. కొనుగోళ్లలో ఎందుకంత జాప్యం? అని చంద్రబాబు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.. 'ఏటా మామిడి కొనుగోలు ఉంటు-ంది. దాన్ని మే మొదటి వారంలో మొదలుపెట్టాలి. కానీ, ఆ పని ఎందుకు చేయలేదు? జూన్ రెండో వారం తర్వాత మామిడి కొనుగోలు చేయడంతో.. మొత్తం పంట మార్కెట్‌ను ముంచెత్తింది. దీంతో కంపెనీలు ధరలు తగ్గించాయి. దీంతో మామిడి రైతులకు దిక్కు తోచడం లేదు. చిత్తూరు జిల్లాలో 52 పల్ప్ కంపెనీలు ఉన్నాయి. కానీ రైతులకు ధర రావడం లేదు. నిజంగా ఆ ధరకు ఎంత పంట కొన్నారు. కానీ, ఈ ప్రభుత్వం కంపెనీలు కిలోకు రూ.8 ఇస్తుంటే, ప్రభుత్వం మరో రూ.4 చొప్పున ఇస్తోందని చెబుతున్నారు. మరి ఇక్కడ ఆ ధరకు ఎంత పంట అమ్ముడుపోయింది. అదే పొరుగున్న ఉన్న కర్ణాటకలో కుమారస్వామి కేంద్రానికి లేఖ రాస్తే.. కిలో మామిడి రూ.16 చొప్పున కొన్నారు. ఇక్కడ 76 వేల మంది రైతులు మామిడి సాగుమీద బతుకున్నారు. 6.45 లక్షల టన్నుల పంట పండింది. ఇక్కడ 2.20 లక్షల ఎకరాల్లో మామిడి సాగు చేశారు. నాడు కిలో రూ.29. మరి నేడు? మా ప్రభుత్వ హయాంలో కిలో మామిడి రూ.29 కి కొంటే, ఇప్పుడు కనీసం రూ.12 కూడా రావడం లేదు. ఇంకా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందడం లేదు. నాడు ఆర్బీకే వ్యవస్థ ప్రతి అడుగులో రైతులకు తోడుగా ఉండేవి. కానీ, ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీరం చేసింది. ఇవాళ అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ఇప్పటి-కై-నా ప్రభుత్వం మొద్దు నిద్ర వదలాలి. మొత్తం పంటను ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి, మామిడి రైతులను ఆదుకోవాలి. లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి పోరాడుతాం. ఇదే నా హెచ్చరిక. అసలు మీరు మనుషులేనా?. ప్రభుత్వం ఇంత క్రూరంగా వ్యవహరిస్తోంది. ఎందుకు రైతులను రానీయకుండా అడ్డుకుంటోంది? దాదాపు 1200 మంది రైతులను అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ ఒకరి తల పగలగొట్టారు. అసలు మీరు మనుషులేనా? ఎవరికి ఏ సమస్య వచ్చినా జగన్ పలుకుతున్నాడు. మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలపై జగన్ మాత్రమే మాట్లాడుతున్నాడు. ఇంకా ఎవరికి ఏ సమస్య వచ్చినా, జగన్ ముందు ఉంటున్నాడు. వచ్చేది జగన్ ప్రభుత్వమే. ఇది గుర్తు పెట్టుకోండని జగన్ వ్యాఖ్యానించారు.

# ఆధ్యాత్మిక జీవనంతో పాటు..ప్రకృతి వ్యవసాయం



న్యూఢిల్లీ: రాజకీయాల నుంచి తప్పుకున్నాక ఆధ్యాత్మికకార్యక్రమాలతో పాటు, ప్రకృతి వ్యవసాయంతో కాలం గడుపుతానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై స్పష్టత ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతో పాటు- ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు-, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు- వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుందని అమిత్ షా పేర్కొన్నారు. సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశు సంపద కోసం పనిచేస్తుందని కేంద్ర మంత్రి వివరించారు.

# గుజరాత్‌లో ఘోరప్రమాదం



అహ్మదాబాద్: గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తమ్మిదికి చేరినట్లు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ సంఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు.

ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని. నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కఉఎ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీశాము. ఆరుగురు గాయపడ్డారు. వారికి వైద్య చికిత్స అందిస్తున్నారని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు.

# అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం




అమరావతి: ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు-, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, సరిహద్దుల విస్తరణ తదితర నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అమరావతిలో వరల్డ్ ఎకానమీ ఫోరం నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. కుళాయి నీరు అందించేందుకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు ద్వారా రూ.4వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తున్నాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు అదనంగా 790 ఎకరాల స్థల సేకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ స్పేస్ పాలసీ 2025-30కి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వం గ్రీన్‌ట్యాక్స్‌ను దారుణంగా పెంచింది. దాన్ని రూ.3వేల వరకు తగ్గించాం అని పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి కేబినెట్ తీపి కబురు చెప్పింది. ధాన్యం పాత బకాయిలు రూ.1000 కోట్లలో రూ. 672 కోట్ల నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నగదును 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యతను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ప్రభుత్వం అప్పగించింది. అందుకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రజా పంపిణీ అవసరాల కోసం పౌరసరఫరాల సంస్థ ద్వారా గత రబీ సీజన్‌లో ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించింది. ఆ క్రమంలో మద్దతు ధరను రైతుల ఖాతాల్లో జమ చేయడంలో జాప్యం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) నుంచి ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1,000 కోట్లు- రుణం తీసుకోవడానికి అనుమతిస్తూ జులై 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ నిధులు వచ్చిన వెంటనే ధాన్యం బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేసేలా పౌరసరఫరాల సంస్థ అధికారులు చర్యలు చేపట్టనున్నారు. దీంతో ఈ వారంలోనే రైతుల ఖాతాల్లో ఈ ధాన్యం బకాయిల సొమ్ము జమ కానుందని తెలుస్తుంది. మరోవైపు ఈ రోజు ఉదయం రాజధాని అమరావతిలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ఇదే అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రైతులకు ధాన్యం కొనుగోళ్ల బకాయిలు రూ.672కోట్లు- విడుదలకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం ద్వారా దాదాపు 32 వేల మంది రైతులకు ఈ నిధులు మంజూరు ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో పెండింగ్ బకాయిలు జమ చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.

# ఉత్తమ గ్రామ పంచాయతీలుగా నిలపాలి: ఎంపిడిఓ రాణెమ్మ

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూలై 9**



గ్రామపంచాయతీలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలంటే క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక స్థితిగతులపై వాస్తవ సమాచారాన్ని అందించాలని సి.బెళగల్ ఎంపీడీఓ రాణెమ్మ అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, ఏఎన్ఎం లకు పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ పురోగతి, సుస్థిరత సాధించేలా ప్రతి అధికారి చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2023-24 సంవత్సరాల సంబంధించిన ఆయా శాఖల వారు అన్ని గ్రామ పంచాయతీల్లో సాధించిన పురోగతిపై ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించి ఉత్తమ గ్రామ పంచాయతీలుగా నిలిపేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకం, జల జీవన్ మిషను వంటి పథకాలు పూర్తిస్థాయిలో వినియోగించబడితే వీటి ప్రభావం ప్రజల ఆర్థికపరమైన, సామాజిక స్థాయిని పెంపొందించే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామపంచాయతీ యొక్క సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేదిగా తొమ్మిది తీములకు సంబంధించి గ్రామ మండల స్థాయిలో అభివృద్ధి ప్రగతికి సంబంధించిన మొదలైన ప్రత్యేక అంశాలపై శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొంతల మున్నెప్ప,ఎంఈఓ జ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ గోనే నాయక్, పిఆర్ ఏఈ వెంకట ప్రకాష్, మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్లు, వెలుగు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే క్రిమినల్ చర్యలు తీసుకోబడును

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి పత్తికొండ జులై 9 బుధవారం**







1 యూరియా కొరకై రైతులు ఎరువుల దుకాణంలో కొనుగోలుకు వెళ్ళినప్పుడు ఇంకొక ఎరువులు ఏదైనా కొనుగోలు చేయాలని రైతులను ఇబ్బందులు పెడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ వారి యొక్క లైసెన్స్ రద్దు చేయబడును

2 యూరియాను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మితే రైతులు ఎరువులని కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరి బిల్లులను పొందాలి ఏదైనా బిల్లు ఇవ్వకుండా అధిక ధరలకు అమ్మితే మా దృష్టికి ఎవరైనా రైతులు తీసుకొస్తే వారిపై శాఖా పరమైన చర్యలతో పాటు వారి లైసెన్స్ ను రద్దు చేస్తూ కఠిన చర్యలు తీసుకోబడును

3 మండలంలోనీ ఎరువులు అమ్మే అన్ని షాపులలో యూరియా కొరత లేదు రైతుల దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ఎవరైనా యూరియా ఉండి ఇవ్వకపోయినా వేరే ఏదైనా కొనుగోలు చేయాలని దుకాణం వారు డిమాండ్ చేసిన అధిక ధరలకు యూరియాని అమ్మిన ఏదైనా డిమాండ్ కోసం రైతులను ఇబ్బందులు పెట్టిన రైతులు మాకు ఏదైనా సమాచారం ఇస్తే వాటిపై వెంటనే స్పందించి విచారించి చర్యలు తీసుకోబడును

4 మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో యూరియా గ్రామస్థాయిలోని అందుబాటులో ఉండే విధంగా 200 మెట్రిక్ టన్నులు బియ్యం వారికి అన్ని రైతు సేవ కేంద్రాలకి ఆర్డర్ ఇవ్వడం జరిగింది దీనిపై వాళ్లు స్పందించి త్వరలో మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలకు పొజిషన్ చేస్తామని తెలిపారు కావున రైతులు ఎవరు కూడా యూరియా దొరకడం లేదని ఆందోళన చెంద చెందాల్సిన పనిలేదు

5ఈరోజు పత్తికొండలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎరువుల నిల్వలను మరియు సరైన స్టాక్ రిజిస్టర్ లను ఎరువులు అమ్మే దుకాణం వారికి మరియు కొనుగోలు చేసేటువంటి రైతులకు బిల్లులు తప్పనిసరి పొందాలి అలాగే బిల్లులు తప్పనిసరి వేసి రైతులకు అందజేయాలని తెలపడం జరిగినది 6 ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు పత్తికొండ A మోహన విజయకుమార్ మరియు A వెంకటరాముడు మండల వ్యవసాధికారి పత్తికొండ వ్యవసాయ విస్తరణ అధికారులు రియాజ్ శ్రీ నాథులు పాల్గొనడం జరిగింది

A .వెంకటరాముడు

# జూలై 16న శ్రీవారి ఆలయంలో అణివార ఆస్థానం

**జూలై 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 09.**



తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జూలై 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. జూలై 16వ తేదీన ఆణివార ఆస్థానం సందర్భంగా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే తిరుమంజనం కార్యక్రమం సుమారు 5 గంటలపాటు కొనసాగనుంది. తిరుమంజనం కార్యక్రమం అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు ఆలయ అర్చకులు ఆగమోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు.తిరుమంజనం కారణంగా మంగళవారంనాడు నిర్వహించే అష్టదళపాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.జూలై 16న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానంతిరుమల శ్రీవారి ఆలయంలో జూలై 16వ తేదీన సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం ఘనంగా జరుగనుంది.

**చారిత్రక నేపథ్యం :**

సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అయితే సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుండి టీటీడీ వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టీటీడీ ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి ఏప్రిల్ నెలలకు మార్చారు.

**ఉత్సవ విశిష్టత :**

ఈ ఉత్సవం రోజున ఉదయం 7 గంటలకు బంగారువాకిలి ముందు గల ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయదేవేరులతో కూడిన శ్రీ మలయప్పస్వామివారు గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేస్తారు. మరో పీఠంపై స్వామివారి సర్వసైన్యాధ్యక్షుడైన శ్రీవిష్వక్సేనులవారు దక్షిణాభిముఖంగా వేంచేపు చేస్తారు. ఈ ఉత్సవమూర్తులతో పాటు ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదిస్తారు.

**జీయ్యంగార్ల వస్త్ర సమర్పణ :**

తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయ్యర్ స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్ద పట్టువస్త్రాలను తలపై పెట్టుకొని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా విచ్చేస్తారు. వీటిలో నాలుగింటిని మూలమూర్తికి అలంకరిస్తారు. మిగిలిన రెండు వస్త్రాలలో ఒకటి మలయప్పస్వామివారికి, మరొకటి విష్వక్సేనులవారికి అలంకరిస్తారు. శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు తమ తలకు శ్రీవారి పాద వస్త్రంతో "పరివట్టం"(చిన్న పట్టుగుడ్డ) కట్టుకొని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి 'నిత్యైశ్వర్యోభవ' అని స్వామివారిని ఆశీర్వదిస్తారు. ఆ తరువాత అర్చకులు తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయ్యర్ స్వామివారికి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయ్యర్ స్వామివారికి, టీటీడీ తరఫున కార్యనిర్వహణాధికారికి 'లచ్చన' అను తాళపు చెవి గుత్తిని వరుస క్రమంలో కుడిచేతికి తగిలిస్తారు. హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేసిన అనంతరం ఆ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాల చెంత ఉంచుతారు.

**పుష్ప పల్లకీపై ఊరేగింపు :**

ఆణివార ఆస్థానం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు అత్యంత శోభాయమానంగా అలంకరించిన పుష్పపల్లకీపై తిరుమల పురవీధుల గుండా ఊరేగుతూ భక్తులకు కనువిందు చేస్తారు.

**ఆర్జితసేవలు రద్దు :**

ఆణివార ఆస్థానం కారణంగా జూలై 16న కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

**VIP బ్రేక్ దర్శనాలు రద్దు**

జూలై 15 మరియు జూలై 16 తారీఖుల్లో కోయిల్ ఆల్వార్ తిరుమంజనం మరియు ఆణివార ఆస్థానం ఉన్న కారణంగా ఈ రెండు రోజుల్లో విఐపి బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది.

ఈ కారణంగా వీఐపీ బ్రేక్ దర్శనానికి సంబంధించిన సిఫార్సు లేఖలు జూలై 14 మరియు జూలై 15 తారీఖుల్లో స్వీకరించబడవు.

భక్తులు ఈ అంశాలను గమనించి టిటిడి కి సహకరించవలసిందిగా కోరడమైనది.

# శాతనకోట గ్రామంలో పెట్రోల్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్య.

**ఉత్తేజిత ప్రతినిధి,నందికొట్కూరు జూలై 09 :**



నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం శాతన కోట గ్రామంలో బుధవారం విషాద సంఘటన చోటు చేసుకుంది. నందికొట్కూరు మండలం శాతనకోట గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్(30) అనే వ్యక్తి వంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మృతునికి ఆత్మకూరు నియోజకవర్గం వెంకటాపురం గ్రామానికి చెందిన ఫైజున్ తో ఐదేళ్ల క్రితం వివాహం అయింది. భార్యాభర్తల మధ్య తరచు గొడవలు జరగడంతో భార్య వారం క్రితం పుట్టింటికి వెళ్ళిందని గ్రామస్తులు తెలిపారు. దీంతో మనస్తాపానికి గురైన ఇస్మాయిల్ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. కేకలు వేయడంతో స్థానికులు గమనించి మంటలు ఆర్పివేసి హుటాహుటిన అంబులెన్స్ లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శరీరం పూర్తిగా కాలిపోయింది.కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతు నికి ఇద్దరు పిల్లలు సంతానం ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# నందికొట్కూరులో సిపిఐ(ఎంఎల్),ఐసా, కిసాన్ మహాసభ.ఐప్వా,ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె విజయవంతం!



**-దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నందికొట్కూరులో సార్వత్రిక సమ్మె: ఏఐసీసీటియు-సిపిఐ(ఎంఎల్)లిబరేషన్**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ జూలై 9 :**

దేశవ్యాప్తంగా కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ఏఐసీసీటియు,ఐప్వా,ఐసా ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలో సమ్మె నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వేంకటేశ్వర్లు, ఐసా ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎస్.నాగార్జున మాట్లాడుతూ .కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వేగవంతంగా అమలు చేయాలని భావిస్తున్నదని అన్నారు. అందులో భాగంగానే కార్మిక వర్గం పోరాటం చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను అమలుకు పూనుకుంది. ఇది అమల్లోకి వస్తే భారత కార్మిక వర్గం త్యాగాలతో సాధించుకున్న హక్కులన్నీ, హరించబడతాయని, కార్మికులకు ఎలాంటి చట్టాలు హక్కులు లేకుండా చేసి కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని నాలుగు లేబర్ కోడ్లు అమలు అయితే కార్మికులు కార్మిక సంఘలు పెట్టుకునే హక్కును కోల్పోతారని చెప్పారు.కనీస వేతనాలు ప్రమాద భద్రతలు ఉద్యోగ భద్రత అడిగే హక్కులను పూర్తిగా హరించిపోతాయని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మికులకు కనీస వేతనం నెలకు 41 వేల రూపాయల పెంచాలని కనీస పెన్షన్ 15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను స్కీం వర్కర్లను రెగ్యులర్ చేయాలని కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని.కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని దింపుతామని అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం మున్సిపల్ వర్కర్స్ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలనివారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో. నందికొట్కూరు పట్టణంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ఏఐసీసీటియు,

ఐప్వా,ఐసా ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బంది,ఆటో,మున్సిపల్ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు, ప్రజలు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొని జయప్రదం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు కాటేపోవు స్వామన్న. బి రామకృష్ణ బి భాస్కర్ గౌడ్. కిసాన్ మహాసభ నాయకులు ఎస్ శేఖర్ సోమప్ప ప్రగతి-శీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు.స్ బిబి.బి. లక్ష్మీదేవి వి. మల్లమ్మ ముత్తు జాబి పాల్గొన్నారు.

# అభివృద్ధితో పాటే సంక్షేమం... గిత్త

**- టీడీపీతోనే సూపరిపాలన సాధ్యం.**

**- నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య.**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జూలై 9 -:**





అభివృద్ధితో పాటే సంక్షేమం మరియు రాష్ట్రంలో సూపరిపాలన సీఎం చంద్రబాబు తోనే సాధ్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసిన నేపథ్యంలో నందికొట్కూరు మండల పరిధిలోని కోనేటమ్మ పల్లెలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ పోతుల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులతోటి కలిసి ఇంటింటికీ తిరిగి గతేడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన అభివృద్ధి సంక్షేమంతో కూడిన సుపరిపాలన గురించి ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. స్థానిక ప్రజలతో మమేకమై వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందుతున్న తీరు తెన్నులపై ప్రత్యేకంగా ఆరా తీశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏదైనా సంక్షేమ పథకాలు అర్హత ఉండి లబ్ధిదారులకు అందకపోతే స్థానిక నాయకుల దృష్టికి తీసుకెళ్తే ఆ సమస్యలను పరిష్కరిస్తారని ప్రజలకు తెలియజేసారు. రాబోయే 4 ఏళ్లలో రాష్ట్రాన్ని పునర్నిర్మించి, ప్రజలకు మరింత సుపరిపాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది. అన్నారు. అనంతరం కొనేటమ్మ పల్లెలో

దివ్యాంగుడు మహమ్మద్ షరీఫ్ ఇంటికి వెళ్లి అతనితో కొద్దిసేపు ముచ్చటించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో దివ్యంగులాకు చంద్రబాబు భారీగా పింఛన్ అందజేస్తున్నారని షరీఫ్ కొనియాడారు. తనకు రూ. 15వేలు పింఛన్ వస్తుందని సంతోషం వ్యక్తం చేశాడు. చంద్రబాబు నాయుడు పేదల పాలిట దేవుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి గారు, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, ప్రకాశం, విజయుడు, తిరుపాలు, రఘు, యువరాజు, ప్రభుత్వం అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బియూరియా కొరతపై రైతులను అడ్డంకులకి లోనవుతున్న పరిస్థితిపై కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డ ఎమ్మిగనూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు టి. మురళి నాయుడు.

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి




ఎమ్మిగనూరు జులై 9 బుధవారం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు శ్రీ టి. మురళి నాయుడు రైతులకు యూరియా అందకపోవడం, ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు అవసరాలకు అత్యంత కీలకమైన యూరియాను కూలంకషంగా, సమయానికి సరఫరా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉండగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం రాజకీయ స్వార్థానికి రైతులను బలిగా చేస్తున్నదని విమర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఇటీవల నియమితులైన మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని అర్హతలేకుండా కేవలం పార్టీ వారసత్వానికి నిదర్శనంగా ఒక వ్యక్తికి కేటాయించారు. ఆయనే ఇప్పుడు యూరియా లారీలను తన సొంత గోదాంలో దాచిపెట్టి, రైతులకు అందకుండా చేస్తూ గిరాకీ కొరకు అక్రమంగా నిల్వ చేస్తూ, రైతుల నిండు హృదయాన్ని దెబ్బతీయడం దారుణం" అని అన్నారు.

రైతులు పొలాల్లో సాగు పనులకు వేచి చూస్తుండగా, మార్కెట్ యార్డ్ చైర్మన్ వ్యక్తిగత లాభాల కోసమే యూరియా నిల్వ చేస్తుండటంపై, అధికారులు గాఢంగా దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాత్రం ఈ రకమైన పరిస్థితులు ఒక్కసారి కూడా రాలేదన్నారు. ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందేవని గుర్తు చేశారు.అంతేకాకుండా "తొలిరోజు నుంచే రైతును దేవుడిగా కొలిచిన వైఎస్సార్ గారి వారసత్వాన్ని శ్రీ జగన్ మోహన్ రెడ్డి కొనసాగించారు. రైతు భరోసా, పంటల సబ్సిడీలు, విద్యుత్ రాయితీలు, రుణ మాఫీలు వంటి అనేక పథకాలు ద్వారా రైతు జీవితంలో వెలుగులు నింపారు. అలాంటి సంక్షేమ పాలన తర్వాత వచ్చిన ఈ కూటమి ప్రభుత్వం రైతులను మళ్లీ చీకటిలో నెట్టేస్తోంది" అని అన్నారు.బి

ఇలాంటి పరిస్థితులను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపైనా ఉందని మురళి నాయుడు పిలుపునిచ్చారు. ఆయన నేతృత్వంలో ఎమ్మిగనూరులో రైతులతో జరిగిన సమావేశంలో రైతులు మునిస్వామి, ఈరన్న, రంగస్వామి, శంకరయ్య, హనుమంతు, రామానుజులు తదితరులు పాల్గొని తమ అసంతృప్తిని వ్యక్తపరిచారు. యూరియా లేక పంటలు విత్తకుండా ఆగిపోతున్నాయని, పరిస్థితి మరింత బిగుతుగా మారేలోపు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు."రైతు సంక్షేమం

కేవలం మాటల్లో కాకుండా నడవికలో చూపాలి" అనే పాఠాన్ని ఈ ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందని టి. మురళి నాయుడు హెచ్చరించారు.

## రైతు సేవా కేంద్రాల్లో అన్నదాతా.. సుఖీభవ అర్హుల జాబితా.

### నందికొట్కూరు వ్యవసాయ శాఖ ఏడీఏ యం. గిరీష్.

ఉత్తేజిత. ప్రతినిధి..నందికొట్కూరు : జూలై 9



అన్నదాతా .. సుఖీభవ పథకం అర్హుల జాబితాలను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటు లో ఉంచినట్లు నందికొట్కూరు వ్యవసాయ శాఖ ఏడీఏ యం. గిరీష్ తెలిపారు. అర్హుల జాబితాల్లో పేర్లు లేని రైతులు సమీపంలోని రైతు సేవా కేంద్రం లో అర్జీని, సంబంధిత ధృవీకరణ పత్రాలు అందజేయాలని బుధవారం పేర్కొన్నారు. అర్హుల జాబితాలను రైతు సేవా కేంద్రాలతోపాటు, అన్నదాత సుఖీభవ పోరల్ https://annadathasukhibhava.ap.gov. in/know-your-status వాట్సాప్ లో ఆధార్ నంబర్ వివరాలు అందించి రైతుల అర్హతను తెలుసుకోవచ్చని వెల్లడించారు. మన మిత్ర వాట్సాప్ నంబరు 95523 00009 కు ఆధార్ వివరాలు పంపాలన్నారు. జాబితాలో పేరు లేని రైతులు అన్నదాత సుఖీభవ పోర్టల్ లోని గ్రీవెన్స్ మాడ్యూల్లోనూ ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు. ఈ నెల 13వ తేదీ వరకూ మాత్రమే గ్రీవెన్స్ స్వీకరించడం జరుగుతుందన్నారు.

## కార్మికుల గోడు పట్టించుకోని మోడీ

### కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలనీ వినూత్న ప్రదర్శన

### దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం: ఏఐటీయూసీ,ఐఎఫ్టియు

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు జులై 9 బుధవారం




కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన 4లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు తక్షణమే అమలు చేయాలని పని ప్రదేశాల్లో కార్మికులకు రక్షణ కల్పించాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం ఏఐటీయూసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం నుండి వినూత్నంగా లిమోడీ వేషంతో,కార్మికుల గొంతులకు తాళ్లు బిగించే ప్రదర్శనతో భారీ ప్రదర్శనతో బయలుదేరి అంబేద్కర్ సర్కిల్ మీదుగా సోమప్ప సర్కిల్లో చేరుకుని భారీ ధర్నాచే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజయేంద్ర అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమకి ముఖ్య అతిథులు ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి, తిమ్మా గురుడు, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ప్రసాద్, రైతు సంఘం నాయకులు పంపన్న గౌడ్, రాజు,సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లల్లో కార్మిక చట్టాలను నీరుగార్చిందని, సులభతర వాణిజ్యం నెపంతో కార్మికులకు వ్యతిరేకంగా ఆదాని,అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికులు బ్రిటిష్ కాలం నాటి చట్టాలు సైతం మార్పులకు చర్యలు ఆచరిస్తున్నరాని విమర్శించారు.

**కార్మికుల సమ్మె హక్కును**

హరిస్తు 10 గంటలు పనికి పెంచారని అగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడి, సెక్యూరిటీ ,స్కీం కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలోని కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాలు తీసుకొచ్చి భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వీరేష్, దాదావళి,జబ్బర్, మాలిక్, నరసింహారెడ్డి, సమీయుల్లా, ప్రతాప్,శివ,ఎల్లప్ప,ఏసోప్, నాగ శిరోమణి, ఈరమ్మ, నరసింహారెడ్డి, వెంకటలక్ష్మి,కృష్ణవేణి, మల్లికార్జున గౌడ్,కాజా, కిరణ్, మల్లారెడ్డి, నరసింహులు,తో పాటు వివిధ కార్మిక సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పట్టణ ప్రజలను ఆకట్టుకున్న వినూత్న ప్రదర్శన**

మోడీ కార్మిక హక్కులను కాల రాస్తున్న విధానాన్ని ప్రదర్శన రూపంలో చేపట్టి నరేంద్ర మోడీ ఫ్లెక్ ను ధరించి కార్మికుల గొంతులకు ఉరితాడు వేసి నరేంద్ర మోడీ చేత పట్టుకునే విధానాన్ని ప్రజలు ఎంతో ఆకట్టుకుందనీ ఈ పద్ధతిలో కార్మికులను మోడీ ప్రభుత్వం హింసిస్తుందని వారు తెలిపారు.

## కబ్జాలు ఆగవు... కమీషనర్ మారడు..

### ఎమ్మెల్యే అనుచరుడి భారీ భూకబ్జా.

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



ఎమ్మిగనూరు జులై 9 బుధవారం పట్టణంలోని మున్సిపల్ స్థలాల స్థలాల కబ్జా గురించి ఎన్ని సార్లు చెప్పినా/వ్రాసినా...స్థలం సర్వే కోసం తహసీల్దారుకు లేఖ వ్రాసానని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి చెప్పడమే గాని వాటిపై చర్యలు తీసుకోవడంలేదు. ఈ నిర్లక్ష్యాన్ని జిల్లా కలెక్టర్ కు తెలిపినా ఎటువంటి చర్యలు కనిపించడంలేదు. మైనారిటీ కాలనీ లో సర్వే నెంబర్ 1572 లో 92 సెంట్ల మున్సిపల్ స్థలాన్ని ఒక వ్యక్తి వైసీపీ పాలన లో కబ్జా చేస్తే ప్రజలు, అధికారుల దృష్టి కి తెచ్చి కాపాడాను. అధికారం మారినా మళ్ళీ కబ్జా ఆగలేదు. కబ్జా దారుడు స్థలం లో గరుసు రోడ్లు వేస్తూ, ప్లాట్ల రాళ్ళు పాతిస్తున్నాడు. గత పది రోజుల క్రితం నేను కమిషనర్ కు ఫోన్ ద్వారా తెలిపి బోర్డు పెట్టించి, గరుసు రోడ్డును తొలగించి పోలీస్ కేసు నమోదు చేయించాలని కోరాను. మున్సిపల్ అధికారులు స్థలంలో బోర్డు ఏర్పాటు చేశారు. అదేరోజు కబ్జా దారుడు బోర్డును తొలగించాడు. ఈ విషయం కమిషనర్ కు తెలిపినా చర్యలు లేవు. అప్పుడు వైసీపీ లోనూ ఇప్పుడు తెలుగుదేశం లోనూ కబ్జాదారుడికి మద్దతు దొరికిన విషయాన్ని ప్రజలు గ్రహించాలి. ప్రస్తుతం కబ్జాదారుడు ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడుగా వున్నాడు. ఐదుకోట్లు విలువచేసే మున్సిపల్ స్థలాన్ని రోడ్లు వేసి కబ్జా చేస్తుంటే

ఊరు కళ్ళు మూసుకొని వుండాలా? జిల్లా కలెక్టర్ తక్షణం కమీషనర్ ను సస్పెండ్ చేసి స్థలాన్ని కాపాడాలని కోరుతున్నాను. మున్సిపల్ స్థలం కబ్జాపై ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ స్పందించాలి. వైసీపీ కబ్జా దారుడికి ఎలా మద్దతు ఇస్తున్నారో చెప్పి కబ్జా దారుడి పై కేసు నమోదు చేయించాలి. ప్రజలు ఈ కబ్జా స్థలం లో ప్లాట్లు కొని మోసపోవద్దండి. కోనేరు నాగేంద్ర ప్రసాద్.

## శ్రీసిటీని సందర్శించిన కేంద్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ బృందం

### కార్మికుల గృహ నిర్మాణాలు, సుస్థిర పట్టణాభివృద్ధికి హామీ

తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, జూలై 09



కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ కటికితల, ఆ శాఖ సంయుక్త కార్యదర్శి (అమృత్ పథకం) ఇషా కాలియా, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఎన్.మౌర్య, సాంకేతిక సలహాదారు రోహిత్ కక్కర్ తో కలసి బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రణాళిక, ప్రస్థానం, పారిశ్రామిక ప్రగతి గురించి వివరించారు. చర్చల సందర్భంగా, శ్రీసిటీలో అభివృద్ధి చెందుతున్న సామాజిక వసతులపై ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. గృహ సముదాయాలు, విద్యా వసతులు, షాపింగ్ కేంద్రాలు, ఇతర కీలక సౌకర్యాల గురించి హైలైట్ చేశారు. అలాగే ఇక్కడ అమలు చేస్తున్న సమర్థవంతమైన నీటి వనరుల నిర్వహణ, మురుగునీటి రీసైక్లింగ్, ఘన వ్యర్థాల నిర్వహణ, హరితహిత చర్యలు, ఇతర సుస్థిరత కార్యక్రమాలను వివరించారు. టౌన్‌షిప్ ల అభివృద్ధి ద్వారా "వాక్ టు వర్క్" ఆవశ్యకతను ప్రస్తావిస్తూ, ఇందుకోసం అవసరమైన సహకారం అందించాలని కార్యదర్శికి విన్నవించారు. ప్రస్తుత పారిశ్రామిక కార్యకలాపాలు, భవిష్యత్తు విస్తరణ వ్యూహాలు, మౌళిక సదుపాయాలు, నివాస గృహాల డిమాండ్ ముఖ్యంగా డార్మిటరీలు మరియు తక్కువ ఆదాయ వర్గాలకు సరసమైన అద్దె గృహాలపై శ్రీనివాస్ లోతైన చర్చల్లో పాల్గొన్నారు. ఇతర పారిశ్రామిక ప్రాంతాలలో విజయవంతమైన గృహ ప్రణాళికల నమూనాలను అధ్యయనం చేయాలని, కేంద్ర గృహ నిర్మాణశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా వినూత్న ప్రతిపాదనలతో ముందుకు రావాలని ఆయన శ్రీసిటీ బృందానికి సూచించారు. అనంతరం, పారిశ్రామిక ప్రతినిధులతో చర్చల్లో పాల్గొన్న ఆయన, ప్రధానంగా మహిళా ఉద్యోగులకు చౌకధర అద్దె గృహాలను అందుబాటులోకి తేవడంలో ప్రభుత్వ సహకారం, ఇతర అంశాలపై చర్చించారు. సమగ్ర పట్టణాభివృద్ధి మరియు గృహ నిర్మాణాల విషయంలో మంత్రిత్వ శాఖ నుండి పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా శ్రీనివాస్ హామీ ఇచ్చారు. కేంద్ర గృహనిర్మాణశాఖ ఉన్నతాధికారులు శ్రీసిటీ పర్యటనకు రావడం తాము గౌరవప్రదంగా భావిస్తున్నామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తెలిపారు. వారి విలువైన సూచనలు శ్రీసిటీ అభివృద్ధికి మరింత దోహదపడతాయని, ముఖ్యంగా సామాజిక మౌళిక సదుపాయాలు, గృహ వసతులను మెరుగుపరచడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రతినిధులతో చర్చల ద్వారా మౌళిక సదుపాయాలు మరియు కార్మిక నివాసాలకు సంబంధించి వారు తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం దక్కిందన్నారు. పర్యటనలో భాగంగా కేంద్ర కార్యదర్శి శ్రీనివాస్ శ్రీసిటీ పరిసరాలతో పాటు ఆల్‌స్టోమ్ పరిశ్రమలో తయారు అవుతున్న మెట్రో కోచ్ ల తయారీ విధానాన్ని పరిశీలించారు.

అక్కడ పరిశ్రమ పనితీరు, ఇతర పారిశ్రామిక మౌళిక వసతులను పరిశీలించారు. అద్భుత ప్రణాళిక, కార్యాచరణతో రూపుదిద్దుకున్న శ్రీసిటీ పారిశ్రామిక మరియు ఆర్థిక కేంద్రాన్ని సందర్శించడం ఆనందంగా ఉందంటూ శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఇక్కడి ప్రజలు, ఈ ప్రాంతం, దేశ శ్రేయస్సుకు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. శ్రీసిటీ మరింత వృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహాయ సహకారాలను తమ మంత్రిత్వ శాఖ ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యదర్శితో పాటు ఇతర సీనియర్ అధికారులు, సూళ్లూరుపేట RDO కిరణ్మయి పాల్గొన్నారు.

## సిఐటియు ఐఎఫ్టియు యుటిఎఫ్ ఐఎఫ్టియు రైతు సంఘాలు ఆధ్వర్యంలో ధర్నా

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి

ఎమ్మిగనూరు జులై 9 బుధవారం పట్టణంలో దేశవ్యాప్త సమ్మె జరిగింది ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు అధ్యక్షత జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు పి గోవిందు బి రాముడు ఎస్ బాలరాజు ఎం నాగమణి దావీదు కే అనీఫ్ ఎం సత్తన్న బ మీరు మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు రక్తం చిందించి బ్రిటిష్ వారితో పోరాడి కార్మిక హక్కులు సాధించుకున్నారని స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నేడు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు సంస్థలకు పెట్టుబడిదారులకు కార్మికులను ఉద్యోగులను బానిసలుగా మార్చే పద్ధతిని కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు వీటి ద్వారా కనీస వేతన హక్కు చట్టం సామాజిక భద్ర చట్టం 8 గంటల పని విధానం సమ్మె చేసే హక్కు రద్దు చేసేందుకు నరేంద్ర మోడీ గారు అన్ని రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి కార్మిక వర్గాన్ని నాశనం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని అందుకు కార్మిక వర్గం కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం ఉద్యమాలు చేస్తామని కార్మిక సంఘాలు ఉద్యోగాల రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి తక్షణమే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్స్ రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని గ్రాచుటీ రిటైర్మెంట్ అయిన వారికి తొమ్మిది వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని కార్మిక సంఘాల డిమాండ్ చేస్తాయి కూటమి ప్రభుత్వం మత్తూరు మండలంలో తీసుకున్న పని గంటల పెంపు రాత్రి డ్యూటీలు మహిళలు చేత చేపించాలని ఈ నిర్ణయాలను చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని కార్మిక సంఘాల డిమాండ్ చేశారు శ్రామిక మహిళలకు అంగన్వాడి ఆశ వర్కర్స్ కు ఆర్పి లకు %ఆ%ప్రధానమంత్రి స్కీముల కింద వికసిత్ భారత్ కింద వేతనాలు పెంచాలని ఎస్ ఎఫ్.

## మున్సిపల్ వర్కర్స్ కు కాంట్రాక్టర్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ప్రజా సంఘాలు సమ్మె




కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి


ఎమ్మిగనూరు జూన్ 9 బుధవారం పట్టణంలో ఆటో హమాలీ భువన కార్మికులకు సంక్షేమ నిధి బోర్డు చేయాలని చర్మకారులకు కార్మికులుగా గుర్తించాలని తదితర డిమాండ్లపై ఎమ్మార్వో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు ఐఎఫ్టియు యుటిఎఫ్ ఐఎఫ్టియు రైతు సంఘాలు ప్రజా సంఘాలు నాయకులు ఎం నాగరాజు ఎస్ దావీదు ఎం నాగమణి సి హనుమంతు ఎం అబ్దుల్లా ఎం సత్తన్న అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి బి గోవర్ధనమ్మ ఎస్ నాగలక్ష్మి కే శైలజ నాగేశ్వరమ్మ గ్రేష్ అమ్మ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి శివలక్ష్మి రంగ లక్ష్మి కృష్ణవేణి విశాలాక్షి జే నాగరాజు కే ఇస్మాయిల్ బి కేసన్న కాజా రమేష్ ప్రవీణ్ ఆంటోనీ షబ్బీర్ తిమ్మప్ప భాష తదితరులు యూనియన్ల బాధ్యులు ప్రయాసంగా నాయకులు నరసయ్య రాజు పాల్గొన్నారు

## టిడిపి పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే దస్తగిరి

సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూలై 9



తెలుగుదేశం ప్రభుత్వం పాలనలోనే ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలంలోని పలుకు దొడ్డి(చెరువు పల్లె)గ్రామం నందు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి పాలనలో చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైనప్పుడు నుంచి ప్రతి నెల ఒకటో తేదీన వృద్ధులకు, వితంతువులకు 4000 రూపాయలు, వికలాంగులకు, కుష్టి వ్యాధిగ్రస్తులకు 6000, దివ్యాంగులకు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి 15 వేల రూపాయలు పెన్షన్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, అలాగే తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి 13 వేల రూపాయలు అకౌంట్లలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం ఈనెల చివరిలోపు విడుదల చేసి రైతులకు ఇచ్చిన అతను నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బి.చంద్రశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, కోడుమూరు తెలుగు యువత అధ్యక్షుడు హరికృష్ణ,సీనియర్ నాయకులు పోలకల్ అమర్నాథ్, చెరువు పల్లె రాజు, ఈడిగ హనుమంతు,సూర్యచంద్ర, తదితరులు పాల్గొన్నారు.





# ధరలతో సామాన్యుల కుదేలు

విజయవాడ: ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు.. అన్నచందగా మారింది.ఒక వైపు పప్పు, ఉప్పులు మొదలు కొని ధరలు వరుసగా పెరగడంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. సామాన్యుడి నడ్డి విరిచే విధంగా ధరలు పెంచుకుంటూ పోవడంతో ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న ధరలు సామాన్య ప్రజలను నట్టేట ముంచేలా ఉన్నాయి. కొవిడ్ అనంతర పరిణామాలతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతున్న ప్రస్తుత తరుణంలో నిత్యావసర ధరలు భారంగా మారుతున్నాయి. మోదీ పాలనలో సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని అనుకున్నాం. కానీ అసలు గరీబోళ్లకే గండి పడేటట్టు ధరలు పెంచుతున్నారు. బియయం మొదలు పప్పులు ఉప్పుల ధరలు అందనంతగా పెరిగి పోతున్నాయి. కూరగాయల ధరలు మండుతున్నాయి.



## సమస్యలపై స్పష్టత లేని విపక్షాలు !

పార్లమెంట్ సమావేశాల్లో ప్రజలకు సంబంధించిన అంశాలపై చర్చ సాగడం లేదు. ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఘోరంగా విఫలం అవుతోంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చకు తేవడం లో ఆ పార్టీ గత కొంత కాలంగా పార్లమెంటులో విఫలం అవుతోంది. ఎంతసేపు కేవలం బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందే తప్ప..సమస్యలను ఆధారంగా చేసుకుని బిజెపిని విమర్శలు చేయడం లేదు. పార్లమెంట్ ఇప్పుడు కాంగ్రెస్, బిజెపిల మధ్య వ్యక్తిగత ఎజెండాగా మారింది. మిగతా విపక్షాలు కూడా అలాగే ఉన్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో గతంలో చక్కటి చర్చ జరిగేది. ప్రభుత్వం కూడా చర్చలకు అవకాశం ఇచ్చేది. ఇప్పుడా పరిస్థితి లేదు. సాదాసీదాగా పార్లమెంట్ సమావేశాలు సాగుతు న్నాయి. ఏ పార్టీ ఎజెండా దానికి ఉంది. దాని ప్రాకరమే సాగుతున్నారు. డిఎంకె హిందీవ్యతిరేకత, డీలిమిటేషన్‌పై పోరాడుతోంది. ఆ అంశాలను ప్రస్తావించి హడావిడి చేసింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. ఈ పార్టీలో అన్నీ అవలక్షణాలు చోటుచేసుకున్నాయి. కేవలం ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ పోతున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించు కోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడంతప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. యోడీ తీసుకుంటున్న నిర్ణయాలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బ తీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు జిఎస్‌టి వల్ల కలిగిన విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోలేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది.

# జలాలే మన సంపద..

**నీటి విలువ తెలిసిన వాణ్ని కాబట్టే కృష్ణమ్మకు హారతి ఇచ్చా**

**జూలై మొదటివారంలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభపరిణామం**

**రాయలసీమ రతనాలసీమ కావాలని మల్లన్నను ప్రార్థించా...ఆయన ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షం**

**సముద్రంలో కలిసే నీటిని రెండు తెలుగురాష్ట్రాలు వాడుకుంటే సస్యశ్యామలం**

**భూగర్భ జలాలు పెంచుకుని జలాశయంగా మార్చుకుందాం**

**సీమలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం**

**రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్**

**హామీలన్నీ అమలు చేస్తున్నాం...అభివృద్ధికి కులం, మతం ఆటంకిగా మారకూడదునీటి వినియోగదారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు**

**కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన సీఎం...గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల**

శ్రీశైలం, జూలై 8 :- 'పూర్వీకులు మనకి సనాతన ఆలయాల్ని వారసత్వంగా ఇచ్చారు. కానీ అందరికీ అవసరమైన ఆధునిక దేవాలయాలు రిజర్వాయర్లు, జలాశయాలు. అటువంటి ఆధునిక దేయాలయాలను రాష్ట్రంలో అత్యధికంగా నిర్మించే అవకాశాన్ని నాకు భగవంతుడు కల్పించాడు. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీశైలంలో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు గేట్లు నాలుగు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నీటి వినియోగదారులతో సమావేశమై ప్రసంగించారు.

### నిండిన ప్రాజెక్టును చూస్తే మనసు ఆహ్లాదంగా ఉంది

'నా జీవితంలో ఈరోజు చాలా సంతోషకరమైన రోజు. జూలై నెలలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండింది. నిండుకుండలా మారిన శ్రీశైలం ప్రాజెక్టును చూస్తుంటే మనసు ఆహ్లాదంగా ఉంది. నేను నీటి విలువ తెలిసిన వాడిని కాబట్టే కృష్ణమ్మకు జల హారతి ఇచ్చా. భవిష్యత్తులో నీటి కొరత ఉండకుండా ఉండేందుకు కృష్ణమ్మకు హారతి ఇచ్చాను. జూలైలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభపరిణామం. నీటితో రాయలసీమ జలాశయాలన్నీ కళకళ్లాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టులో 215 టీఎంసీల నింపొచ్చు. రోజుకు 17 టీఎంసీల చొప్పున వరద నీరు వచ్చి చేరుతోంది. తుంగభద్ర డ్యామ్ కూడా నిండింది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### గంగమ్మను పూజిస్తే కరవు ఉండదు

'భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని నా సంకల్పం నెరవేరాలని మొక్కుకున్నా. రాయలసీమ రతనాలసీమగా మార్చాలని వేడుకున్నాను. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాను. నీళ్లు మన సంపద..జలాలుంటే సందప సృష్టించుకోవచ్చు. శ్రీశైలం పవిత్రమైన పుణ్యక్షేత్రం... శక్తి పీఠం. మల్లికార్జున స్వామి చల్లగా చూసినన్ని రోజులు రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. శ్రీశైలం పేరు వినగానే మల్లన్న, రిజర్వాయర్ గుర్తొస్తాయి. దేవుణ్ని పవిత్రంగా ప్రార్థించిన విధంగానే నీళ్లను కూడా పూజిస్తే రైతులకు కష్టాలు ఉండవు. గతంలో కరవు వల్ల రాయలసీమను ఎవరూ కాపాడలేరు, రాళ్లసీమగా మారుతుందని ఆశలు వదలుకున్నాం. కానీ సంకల్పం ఉంటే ఏదైనా చేయొచ్చని ఎన్టీఆర్ నిరూపించారు. రతనాల సీమగా చేస్తానని చెప్పి ఉక్కు సంకల్పంతో ముందుకెళ్తున్నాం' అని అన్నారు.

### మరో వారంలో జీడిపల్లికి నీళ్లు

'నీళ్లిస్తే రైతులు బంగారం పండిస్తారు. సాగు బాగుండాలంటే నీళ్లుండాలి. అందుకే సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశాం. ఒక్క సీమలోని ప్రాజెక్టులకే రూ.12,500 కోట్లు వెచ్చించాం. కానీ గత ప్రభుత్వం నా రాయలసీమ..నా రాయలసీమ అని కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. 2024లో ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒక్క హంద్రీనీవాకే రూ.3,890 కోట్లు కేటాయించి పనులు చేపట్టాం. 11వ తేదీనే పంపులు ప్రారంభించి 15వ తేదీన జీడిపల్లికి నీళ్లు తీసుకెళ్తాం. సీమలోని సాగునీటి ప్రాజెక్టులపై పేటెంట్ హక్కు ఎన్డీయే ప్రభుత్వానిదే. హంద్రీనీవా, గాలేరు నగరి, గండికోట...ఇలా అన్ని ప్రాజెక్టులు మన ప్రభుత్వమే నిర్మించింది.' అని సీఎం గుర్తు చేశారు.

### రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి

'నేను రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని కోరుకుంటా. ఉమ్మడి రాష్ట్రం, విభజన తర్వాత కూడా నాకు ఇచ్చిన గౌరవం చరిత్రలో ఎవరికీ దక్కదు. సమైక్య రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నాను. విభజన తర్వాత రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యాను. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్-1గా ఉండాలనేది నా అభిమతం. గత ప్రభుత్వం ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. చెడిపోయిన వ్యవస్థలను సరిచేస్తున్నా. అయినా 24 గంటల సమయం సరిపోవడం లేదు. వరదల సమయంలో సముద్రంలోకి నీళ్లు వృధాగా పోతున్నాయి. వాటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే రైతులకు మేలు జరుగుతుంది' అని సీఎం ఆకాంక్షించారు.

### పోలవరం వల్లే సీమకు నీళ్లు

'2027 నాటికి పోలవరం పూర్తవుతుంది. 2019లో నేను మళ్లీ ముఖ్యమంత్రిని అయ్యుంటే ప్రాజెక్టును జాతికి అంకితం చేసేవాళ్లం. పోలవరం కుడి కాలువ వల్లే నేడు సీమకు నీళ్లు వస్తున్నాయి. కృష్ణా డెల్టాకు కృష్ణా నీళ్లు కాకుండా...గోదావరి నీళ్లు వాడుతున్నాం. కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లు 120 టీఎంసీలు వాడి...ఆ మిగులు జలాలను సీమకు ఇస్తున్నాం. పోలవరం...ఏపీకి వరం. గోదావరి నుంచి 2 వేల టీఎంసీల నీరు ఏటా సముద్రంలో కలుస్తోంది. అందులో 200 టీఎంసీలు ఏపీ వాడుకున్నా, 100 నుంచి 200 టీఎంసీలు తెలంగాణ వాడుకున్నా రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి. దిగువన మనం...ఎగువన తెలంగాణ నీటిని వాడుకోవచ్చు.' అని సీఎం వివరించారు.

### సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్

'సీమకు ఏం చేయాలో నా వద్ద బ్లూ ప్రింట్ ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా సీమలో రహదారి వ్యవస్థ ఉంది. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి సీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చుతాం. గతంలో సీమలో జొన్నలు, సజ్జలు, రాగులు తినేవారు...ఎన్టీఆర్ వచ్చాక రూ.2లకే కేజీ బియ్యం ఇచ్చాక అందరూ తెల్ల అన్నంకు అలవాటు పడ్డారు. కానీ ఇప్పుడు ఆహారంలో మార్పులు వచ్చి అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. పండ్లకు మంచి డిమాండ్ వచ్చింది. దానికి అనుకూలమైన ప్రాంతం మన రాయలసీమ. గతంలో మన ప్రభుత్వం ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్‌ను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. ఇప్పుడు మళ్లీ 90 శాతం సబ్సీడీ అందిస్తున్నాం.' అని సీఎం అన్నారు.

### ఏ జిల్లాకు ఏం చేయాలో స్పష్టత ఉంది

'ఎప్పుడూ లేని విధంగా సీమకు పరిశ్రమలు తరలి వస్తున్నాయి. కొప్పర్తి, ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు అవుతున్నాయి. సౌర, పవన, పంప్డ్ ఎనర్జీతో కరెంట్ ఉత్పత్తి చేసుకోవచ్చు. పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ఏ జిల్లాకు ఏం చేయాలో నాకు స్పష్టత ఉంది. శ్రీశైలం, తిరుపతి, ఒంటిమిట్ట, కాళహస్తి, కాణిపాకం, అహోబిలం, కడప దర్గా, మంత్రాలయం, పుట్టపర్తి వంటి ఆలయాలు మనకు పెద్ద ఆస్తులు. రాయలసీమలో ఆధునిక దేవాలయాలైన శ్రీశైలం ప్రాజెక్టు, జీడిపల్లి, పీఏబీఆర్, పెన్నార్, చాగల్లు, గండికోట, బ్రహ్మంసాగర్, భైరవానితిప్ప, గొల్లపల్లి, అడవిపల్లి, అవుకు, సర్వారాయసాగర్, మల్లెమడుగు, కండలేరు, సోమశిల వంటి ప్రాజెక్టులు ఉన్నాయి. అన్ని రిజర్వాయర్లను నేను దేవాలయాలుగా భావిస్తున్నా. కోరికలు తీర్చమని, చల్లగా చూడాలని దేవుడికి పూజలు చేస్తాం. రిజర్వాయర్లకు, జలాశయాలకు కూడా పూజలు చేస్తే భూతల్లి కూడా చల్లగా ఉండి మన సంపదను పెంచుతుంది' అని అభిప్రాయపడ్డారు.

### పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

'ప్రాధాన్యతా క్రమంలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం. నదులు అనుసంధానం చేయాలి. వంశధార-పోలవరం, పోలవరం %-% బనకచర్లకు నీళ్లు రావాలి. అప్పుడు కృష్ణానదికి ఎక్కువ నీళ్లు రాకపోయినా కరవు ఉండదు. తెలుగుగంగ, కేసీ కెనాల్, ఎస్ఆర్బీసీ, నగరి గాలేరు, హంద్రీనీవా కింద ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలో 1,004 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం 554 టీఎంసీ నీళ్లు ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్నాయి. మరో 450 టీఎంసీలు వస్తే రాష్ట్ర జలాశయాలన్నీ కళకళలాడతాయి. మన ఆదాయం పెంచుకోవడానికి మెట్ట పంటలు కూడా వేయాలి.' అని పిలుపునిచ్చారు.

### ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం

'ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. ఆదాయాన్ని పెంచి సంక్షేమం, అభివృద్ధిని సమానంగా తీసుకెళ్తాం. దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ.4 వేలు పింఛను ఇస్తున్నాం. గత ప్రభుత్వానికి రూ.వెయ్యి పెంచడానికి 5 ఏళ్లు పట్టింది. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే రూ.వెయ్యి పెంచి ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తున్నాం. కిడ్నీ పేషంట్లకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. 204 అన్న క్యాంటీన్లు పెట్టాం. మరో 70 క్యాంటీన్లు ప్రారంభిస్తాం. అన్ని దేవాలయాల్లో నిత్యాన్నదాన సత్రాలు ప్రారంభిస్తాం. ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాము. రైతులకు కూడా అన్నదాత సుఖీభవ అందిస్తాం. మహిళలు జిల్లాలో ఎక్కడ తిరగాలన్నా ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు' అని ప్రకటించారు.

భూగర్భ జలాలు పెంచుకుని జలాశయంగా మార్చుకుందాం

'సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని అదనంగా ఇవ్వాలంటే నీటి సంపద పెంచుకోవాలి. సాగునీటి సంఘాలు, డ్వాక్రా, విద్యా కమిటీలు నేనే తీసుకొచ్చాను. రాష్ట్రంలో 6,047 సాగునీటి సంఘాలు, 267 పంపిణీ కమిటీలు, 58 ప్రాజెక్టు కమిటీలున్నాయి. ఈ సంఘాలన్నింటితో త్వరలో అమరావతిలో సమావేశం నిర్వహిస్తాం. ఏం చేయాలో చెప్పి అధికారాలు, నిధులు సమకూర్చుతాం. చెరువులు, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, జలాశయాల నుంచి వచ్చే నీళ్లన్నీ వాడుకుంటాం. భూగర్భ జలాలు కూడా పెంచుకుని భూమిని కూడా జలాశయంగా మార్చుకోవాలి. భూగర్భ జలాలు వెయ్యి అడుగులకు పడిపోయాయి. అందుకే సాగునీటికి సంఘాలకు బాధ్యతలు అప్పగించి పెంచేందుకు చర్యలు ప్రారంభిస్తాం' అని అన్నారు.

### ప్రజలే ప్రత్యక్ష దేవుళ్లు

'రైతులు ముందుకొస్తే పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తాం. ఉత్పత్తి అయిన విద్యుత్తులో రైతులు వినియోగించుకోగా మిగిలింది ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. నేను తెచ్చే ప్రతి విధానం ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురావడానికే. జలాశయాలన్నీ నీళ్లతో నిండాలని, పుష్కలంగా నీరు అందుబాటులో ఉండాలని మల్లికార్జునస్వామిని కోరుకుంటున్నా. పరోక్షంగా వరాలు ఇచ్చేది దేవుడు...ప్రత్యక్షంగా సహకరించేది ప్రజా దేవుళ్లు. మంచి పనులకు కులం, మతం, ప్రాంతం అడ్డం రాకూడదు. ఏ ప్రభుత్వ విధానాల వల్ల మీకు మంచి జరుగుతుందో చూసుకుని మద్ధతుగా నిలిస్తే మీ పిల్లల భవిష్యత్ బాగుంటుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.



# ఎన్నాళ్లకెన్నాళ్లకు ఇలా!

తిరుమల వెళ్లే భక్తులకు శుభవార్త.. రెండు రోజుల క్రితం వరకు రద్దీ కనిపించగా.. ఇవాళ మాత్రం పరిస్థితి మారిపోయింది. భక్తులు కంపార్ట్‌మెంట్లలో వేచి ఉండకుంగా నేరుగా క్యూ లైన్‌లో వెళ్లి స్వామివారిని దర్శించుకుంటున్నారు. అంతేకాదు నేటి నుంచి తిరుమల శ్రీవారి తెప్పోత్సవాలు ప్రారంభమవుతున్నాయి.. ఈ నెల 24 వరకు కొనసాగనున్నాయి. ఇటు ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో టీటీడీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సిఫార్సు లేఖల్ని స్వీకరించడంల లేదు. తిరుమలకు వెళ్లే శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్. కొండపై ఒక్కసారిగా భక్తుల రద్దీ తగ్గిపోయింది. కంపార్ట్‌మెంట్లలో వేచి ఉండకుండా.. నేరుగా క్యూ లైన్‌లలో భక్తుల్ని శ్రీవారి దర్శనానికి అనుమతిస్తున్నారు. మంగళవారం నుంచి భక్తులకు వేచి ఉండే అవకాశం లేకుండా నేరుగానే శ్రీవారి దర్శనం కల్పిస్తున్నారు. శనివారం, ఆదివారం, సోమవారం భక్తుల రద్దీ కనిపించింది.. మంగళవారం నుంచి పరిస్థితి మారిపోయింది.. భక్తుల రద్దీ తగ్గిపోయింది. విద్యార్థులకు పరీక్షల సమయం కావడంతో తిరుమలలో భక్తుల రద్దీ ఇవాళ గణనీయంగా తగ్గిపోయింది. మరోవైపు మంగళవారం స్వామివారిని 63251 మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.14 కోట్లు వచ్చినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం తెలిపింది. 23,107మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మరోవైపు నేటి నుంచి ఐదు రోజుల పాటు శ్రీవారి వార్షిక తెప్పోత్సవాలను టీటీడీ నిర్వహించనుంది. ఇవాళ శ్రీరాముని అవతారంలో తెప్పలపై స్వామివారు విహరించనున్నారు. ఈ సందర్భంగా ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. తెప్పోత్సవాల్లో తొలిరోజు (మార్చి 20)న శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు దర్శనమివ్వనున్నారు. తిరుమలలో వసతి, శ్రీవారి దర్శనానికి సిఫారస్సు లేఖలు స్వీకరించబడవు లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయం మేరకు తిరుమలలో వసతి, శ్రీవారి దర్శనానికి సిఫారసు లేఖలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు, వారి కుటుంబ సభ్యులకు నిర్దేశించిన విధివిధానాల మేరకు దర్శనం, వసతి కల్పిస్తారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఏ రకమైన వసతి, దర్శనాలకు కూడా సిఫారసు లేఖలు స్వీకరించబడవు. కావున భక్తులు మరియు విఐపిలు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా టీటీడీ విజ్ఞప్తి చేసింది.

పిఠాపురం శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

కాకినాడ జిల్లా పిఠాపురం శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 20 నుంచి 25వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. మార్చి 19న సాయంత్రం 6 గంటలకు మృత్సంగ్రహణం, అంకురార్పణ నిర్వహిస్తారు. మార్చి 20న ఉదయం 8 నుంచి 8.45 గంటల వరకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం 6 గంటలకు శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. మార్చి 21న సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీవారి గరుడ వాహన సేవ జరుగనుంది. మార్చి 22, 23, 24వ తేదీల్లో సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు ఊంజల్‌సేవ చేపడతారు. మార్చి 25న ఉదయం 9 నుంచి 10.45 గంటల వరకు చక్రస్నానం, సాయంత్రం 5 గంటలకు ధ్వజావరోహణం నిర్వహించనున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో తొలిసారి ప్రయోగం



నంద్యాల జిల్లాలో జనావాసాల మధ్య దొరికిన నాలుగు పులి పిల్లలు ప్రస్తుతం తిరుపతి జూలో ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ మూడు పులి పిల్లల్ని నల్లమల అభయారణ్యానికి తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అక్కడ ఎన్‌క్లోజర్లను ఏర్పాటు చేసి పులి పిల్లలకు వేటాడటం నేర్పించేందుకు తీసుకెళ్లనున్నారు. ఈ మేరకు అక్కడ తగిన ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. తెలుగు రాష్ట్రాల్లో తొలిసారి ప్రయోగాత్మకంగా దీనిని చేపట్టారు. నంద్యాల జిల్లాలో తల్లి నుంచి విడిపోయి తిరుపతి జూ పార్క్‌లో ఆశ్రయం పొందుతున్న పులి పిల్లలకు సంబంధించి అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ పులి పిల్లల్ని అతి త్వరలో నల్లమల అడవిలో వదిలిపెట్టనున్నారు. తల్లినుంచి తప్పిపోయి జనారణ్యంలో దొరికిన పులి కూనలకు నల్లమల అభయారణ్యంలోని ఇతర జంతువులను వేటాడటం నేర్పించేందుకు భారీ టైగర్ ఎన్‌క్లోజర్లను అధికారులు సిద్ధం చేస్తున్నారు. 14 నెలల క్రితం నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం పెద్ద గుమ్మడాపురంలో నాలుగు పులి పిల్లలు తల్లి నుంచి విడిపోయా యి. ఈ పిల్లల్ని గమనించిన స్థానికులు రక్షించారు.. తల్లికి దగ్గర చేసేందుకు ప్రయత్ని ంచినా కుదరలేదు. దీంతో అటవీ శాఖ సిబ్బం ది పులి పిల్లలను తిరుపతిలోని వెంకటేశ్వర జూ పార్కుకు తరలించి సంరక్షిస్తున్నారు. ఆరోగ్యం విషమించి ఓ పులిపిల్ల చనిపోగా.. మిగిలిన పులి పిల్లలకు రుద్రమ్మ, హరిణి, అనంతగా నామకరణం చేశారు. మూడు పిల్లలు పెరిగి పెద్దవవుతుం డటంతో వాటిని అటవీ వాతావరణంలో వదిలి పెట్టేందుకు అటవీ శాఖ నిర్ణయం తీసుకోవటంతో అందు కు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం తిరుపతి జూ పార్కులో ఉన్న పులి పిల్లలు వేటాడే సహజసిద్ధ గుణాన్ని మరిచిపో యి జూ అధికారులు అందజేసే ఆహారంతోనే జీవిస్తున్నాయి. వాటిని జూ పార్కు నుంచి తరలించి నేరుగా అభయారణ్యంలో వదిలి పెడితే అవి ప్రమాదాల బారినపడే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. అందుకే వాటిని ఎన్‌క్లోజర్లలో ఉంచుతారు. స్వతహాగా కొన్ని వన్యప్రాణులను వేటాడి ఆహారాన్ని అవి సేకరించుకోగలిగేలా చూస్తారు. పులి పిల్లలు వేట నేర్చుకోవటం కోసం కాకినా డ నుంచి ప్రత్యేకంగా 37 చారల దుప్పులను నల్లమలకు తరలించి వాటిని ఎన్‌క్లోజర్లలో సంరక్షిస్తున్నా రు. కొద్దిరోజుల అనంతరం వీటిని పులుల కోసం ఏర్పాటు చేసిన ఎన్‌క్లోజర్లలో వదలటం ద్వారా పులులకు వేటాడటాన్ని అలవాటు చేస్తారు. అవి వ్యక్తిగతంగా 50 వన్యప్రాణులను వేటాడిన తరువాత వాటి శక్తి యుక్తులను గుర్తిస్తారు. తెలుగు రాష్ట్రాల్లోనే తొలిసారిగా పులి పిల్లల సంరక్షణ కేంద్రాన్ని ప్రయోగాత్మ కంగా కొర్రప్రోలు రేంజి పరిధిలోని పెద్దపెంటలో ఏర్పాటు చేశారు. తిరుపతి జూలో పెరుగుతున్న పెద్దపులులు సహజసి ద్ధంగా వాటి ఆహారాన్ని అవి వేటాడగలిగేలా చేయటంతోపాటు అనాథలైన, తీవ్ర గాయాల పాలైన పెద్దపులులను ఇక్కడి నర్సరీ ఎన్‌క్లోజర్ లలో పెట్టి సంరక్షిస్తారు. పులుల సంరక్షణకు అక్కడి వాతావరణం అనుకూలంగా ఉండటం తో 15 హెక్టార్లలో ప్రత్యేకమైన ఎన్‌క్లోజర్లను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఈ కేంద్రంలో పులులను సంరక్షించేందుకు వెటర్నరీ వైద్యులు ఎన్‌క్లోజర్ల దగ్గర అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. వేసవిని తట్టుకుఎ ేలా ఎన్‌క్లోజర్ చలువ పందిళ్లు వేసి నీటిని వెదజల్లేలా స్ప్రింక్లర్లను ఏర్పాటు చేశారు. ఆహారం కోసం వినుకొండ, మార్కాపు రం ప్రాంతాల నుంచి సుబాబుల్, బుల్ ఫీడ్‌ను రప్పించి ఆహారంగా వేస్తున్నారు. చారల దుప్పులు సంతానోత్పత్తి చేసేలా పెద్దదోర్నాల రేంజి పరిధిలోని తుమ్మలబైలు వద్ద ఒక ఎన్‌క్లోజర్, నెక్కంటి రేంజి పరిధిలో మరో రెండు ఎన్‌క్లోజర్లను సిద్ధం చేస్తున్నారు.


# ఎన్‌డిఏ పక్షాల డమ్మీ పాత్ర!

పేరుకే ఎన్‌డిఎ పాలన అయినా..కేవలం మోడీ పాలనే సాగుతోంది. వరుసగా మూడో దఫా మోడీ ప్రధాని కావడానికి ఎన్‌డిఎ పక్షాల మద్దతు అవసరం అయినా...పాలనా పగ్గాలు మోడీ చేతుల్లోనే ఉన్నాయి. మోడీ కనుసన్నల్లోనే పాలన సాగుతోంది. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలతో ఏ విసయంలోనూ చర్చలు సాగడం లేదు. గతంలో వాజ్‌పేయ్ హయాంలో తరచూ ప్రధాన అంశాలపై చర్చించేవారు. కానీ ఇప్పుడు పదేళ్లలో ఎలా ఉండే ఇప్పుడూ అలానే ఉంది. ఎన్‌డిఎ పక్షాలు కూడా ఇదేమిటని అడిగే ధైర్యం చేయడం లేదు. ప్రధాన సమస్యలపైన చర్చకు పట్టపబట్టడం లేదు. చంద్రబాబు లౌక్యంగా ఎపి వరకే పరిమితం అయ్యారు. నితీశ్ కుమార్ బీహార్‌కు పరిమితం అయ్యారు. ఎపిలో మిర్చి, మామిడి, ధాన్యం ధరల సమస్యలు వస్తున్నా జాతీయ విధానం గురించి చర్చించే ఆలోచన చేయడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇలా విద్య,వైద్యం, మౌళిక వసతులు, రోడ్లు తదితర అంశాల పై జాతీయస్థాయిలో చర్చించి ప్రజలకు అనువైన నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కేవలం డమ్మీ పాత్ర పోషిస్తున్నాయి. విద్యారంగంలో మార్పులు రావాల్సి ఉంది. ఇప్పుడున్న విద్యావిధానం ఉద్యోగాలను, ఉపాధిని చూపడం లేదు. విదేశాలకు వెళ్లి చదువుకుందామనుకుంటే ఖరీదైనదిగా ఆమరింది. దేశంలో విద్య ఖరీదైనదిగా మారింది. విదేశీ విద్య కూడా ఖరీదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది. దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించు కోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించే లా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. విదేశీ విద్యకోసం రుణాలకు వెళ్లే వారికి నేరుగా రుణాలు లభ్యం కావడం లేదు. సవాలక్ష కొర్రీలు పెట్టి బ్యాంకులు తిరస్కరిస్తున్నాయి. మరోవైపు భారత ఆర్థికవ్యవస్థ కుదేలు కావడంతో పాటు,ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. బంగారం ధరలు అందకుండా పోగుతున్నాయి. బంగారం అడ్డూఅదుపు లేకుండా పెరిగి పోతున్నా కారణాలు పట్టించుకుని చర్చించడం లేదు. వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. కార్పోరేట్ ఆస్పత్రుల దోపిడీతో సామాన్యులు కుదేలవుతున్నారు. వారిని ఎవ్వరూ పట్టించు కోవడం లేదు. మందుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు భారంగా మారుతోంది. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు. ఎడాపెడా పన్నులు

విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాల నుకునే వారికి డాలర్ మారకం 86 రూపాయలకు పైనే కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజలు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళుతుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితితులు కానరావడం లేదు. ఇవన్నీ కూడా ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి. మోడీతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది. దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికి తోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతంగా పెంచేసింది. దీంతో అమెరికా తదితర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి టిక్కెట్లు భారంగా మారాయి. విదేశీ విద్య కావచ్చు, దేశీయంగా చదువుకునే విద్య కావచ్చు..సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు స్వశక్తిమీద బతికేలా చేయాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలను ఉదరాంగా ఇచ్చేలా చూడాలి. అప్పుడే మన యువత తమకాళ్లమీద తాము నిలబడగలుగుతారు.దేశీయంగా ఉన్నత చదువులు చదివే వారికి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లేవారి కోసం ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంకులు నామమాత్రపు గ్యారెంటీతో,నామమాత్రపు వడ్డీతో రుణాలు ఇచ్చేలా విధానాలు సరళీకరించాలి.

# అడపాదడపా ఉపవాసంతో గుండెపోటు మరణాల ముప్పు!

ఉపవాసం ఆరోగ్యానికి మంచిందని, ముఖ్యంగా బరువు తగ్గడానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని అంటారు. బరువు తగ్గించేందుకు చేసే ఉపవాసం ప్రతీ రోజూ 8 గంటల విరామ వ్యవధితో 16 గంటల పాటు ఉపవాసం చేస్తుంటారు. రాత్రి 8 నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటల వరకూ ఎటువంటి ఆహారం తీసుకోరు. ప్రస్తుతం ఈ విధానం చాలా పాపులర్ అయ్యింది. ఈ అడపాదడపా ఫాస్టింగ్ వల్ల ముప్పు ఉందని చెబుతోంది. బరువు తగ్గడానికి అనుసరించే అడపాదడపా ఉపవాసం సురక్షితమేనా? అంటే కాదని అంటోంది తాజా అధ్యయనం ఒకటి. భోజన సమయాలను రోజుకు కేవలం ఎనిమిది గంటల వ్యవధికి పరిమితం చేయడం వల్ల గుండె జబ్బుల వల్ల మరణించే ప్రమాదం 91% పెరుగుతుందని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనం



పేర్కొంది. సోమవారం ప్రచురించిన అధ్యయన ఫలితాల ప్రకారం.. శాస్త్రవేత్తలు స్టడీ ప్రోటోకాల్ వివరాల గురించి ఊహాగానాలు చేశారు. నివేదిక విడుదలకు విడుదలకు ముందు ఇతర నిపుణులను సమీక్షించినట్టు ఏహెచ్ఏ పేర్కొంది. బరువు తగ్గడానికి ఉద్దేశించిన జీవనశైలిలో అడపాదడపా ఉపవాసం ప్రస్తుతం ప్రముఖంగా వినిపిస్తోంది. కొత్త తరం ఔషధాలు సైతం బరువు తగ్గడానికి సహకరిస్తాయనే ప్రచారం ఉంది. ఈ క్రమంలో ఉపవాసం గుండెపోటు మరణాలకు దారితీస్తుందనే అధ్యయన నివేదికపై కొంతమంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాలపరిమితితో కూడిన ఆహారం క్యాలరీలను తగ్గించే సాధనంగా ప్రసిద్ధి చెందింది అని యూనివర్శిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్‌లోని హ్యూమన్ మెటబాలిజం ఎమెరిటస్ ప్రొఫెసర్ కీత్ ఫ్రాయిన్ తెలిపారు. ‘ఈ విధానం ప్రభావంపై దీర్ఘకాలిక అధ్యయనాలు అవసరం.. కానీ ఈ ఫలితాలు చాలా ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు’ అని వ్యాఖ్యానించారు. షాంఘై జియావో టోంగ్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన విక్టర్ జాంగ్ నేతృత్వంలోని పరిశోధకులు.. అమెరికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్‌కు చెందిన నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సర్వేలో పాల్గొన్న సుమారు 20,000 మంది డేటాను విశ్లేషించారు. ఈ అధ్యయనం 2003 నుంచి 2019 వరకు మరణాల డేటా, సర్వేలోని అంశాలకు సమాధానాలను పరిశీలించింది. రెండు రోజుల కిందట ఏం తిన్నారనేది తెలుసుకోడానికి ప్రశ్నావళిలో భాగం చేశారు. అయితే, ఇందులో లోపాలకు

అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. అధ్యయనంలో పాల్గొన్నవారిలో సగం మంది పురుషులు కాగా.. వారి సగటు వయస్సు 48 ఏళ్లు.



# ఒక్క ఆసనం.. 5 లాభాలు..







యోగా, ప్రాణాయామం రెండు కూడా శరీరం, మనస్సుని బాగు చేస్తాయి. ఒత్తిడిని తగ్గించడమే కాకుండా అలసటని దూరం చేస్తాయి. అంతేకాదు, రెగ్యులర్‌గా చేస్తే చాలా సమస్యలు దూరమవుతాయి. అందులో మకరాసనం ఒకటి. మరి మకరాసనం వల్ల కలిగే లాభాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.


మకరాసనం.. మకరాసనం.. దీనినే క్రొకడైల్ పోజ్ అంటారు. ఇది చేయడం కూడా చాలా ఈజీ. దీనిని చేయడం వల్ల శరీరంలో ఒత్తిడి తగ్గుతుంది. శరీర పనితీరు మెరుగ్గా ఉంటుంది. దీనిని చేయడం వల్ల పిరుదులు, వీపు, కాళ్ళు, చేతుల కండరాలని సాగదీయడానికి బలంగా చేయడానికి సాయపడుతుంది. ఆస్తమాకి మందుగా.. మకరాసనం చేయడం వల్ల శ్వాస సమస్యలు దూరమవుతాయి. తేలిగ్గా ఊపిరితిత్తుల ద్వారా గాలి పీల్చుకోవచ్చు. దీని వల్ల ఆస్తమా వంటి సమస్యలు దూరమైపోతాయి. హాయిగా గాలిపీల్చిన ఫీలింగ్ వస్తుంది. ఈ. మకరాసనం చేస్తే శరీరం బలంగా మారుతుంద. రక్తప్రసరణ మెరుగవుతుంది. ముఖ్యంగా, వేళ్ళు, కాళ్ళకి రక్తసరఫరా మెరుగ్గా ఉంటుంది. దీంతో బాడీ హెల్దీగా మారుతుంది. మకరాసనం చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా అవుతుంది. మకరాసనం చేసినప్పుడు కడుపు, లోయర్ బ్యాక్‌పై ఒత్తిడి ఏర్పడి జీర్ణక్రియ మెరుగ్గా మారతుంది. ఈ ఆసనం రెగ్యులర్‌గా చేస్తే ఒత్తిడి తగ్గుతుంది. మనస్సు తేలిగ్గా మారుతుంది. రిలాక్స్ అయి ప్రశాంతంగా ఉంటుంది. దీంతో నిద్రలేమి సమస్యలు కూడా దూరమవుతాయి. వెన్నెముకకి..ఈ మకరాసనం సయాటిక, వీపు భాగంలోని డిస్క్‌లు జారిపోవడం, నడుము నొప్పి నుండి రిలాక్స్ అవ్వడానికి హెల్ప్ అవుతుంది. ఈ ఆసనాన్ని రెగ్యులర్‌గా చేస్తే వెన్నెముకపై ఒత్తిడి తగ్గుతుంది. ఈ మకరాసనం వెన్నెముక నరాలని హెల్దీగా చేస్తుంది. ముందుగా నేలపై బోర్లా పడుకోండి. ఇప్పుడు చేతులు చాచి గడ్డంకిందకి తీసుకురండి. పాదాలను కొద్దిగా వెడల్పుగా పెట్టండి. కుడి అరచేతితో ఎడమ భుజాన్ని, ఎడమ అరచేతితో కుడి భుజాన్ని పట్టుకోండి. నెమ్మదిగా తలపైకి లేపి ఉండండి. తలకిందకి పెట్టి కాసేపు రిలాక్స్ అవ్వండి. గర్భిణీలు ఈ ఆసనం చేయకూడదు. మెడ, వెన్నెముక సమస్యలు ఉన్నవారు ముందుగా డాక్టర్‌ని సంప్రదించి ఈ ఆసనం చేయాలి. వెన్నెముక, ఎముకలకి సంబంధించి ఏదైనా సర్జరీ జరిగినవారు ఈ ఆసనం చేయకపోవడమే మంచిది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# బాస్మతి బియ్యం ఆరోగ్యానికి మంచిదేనా..



బాస్మతి బియ్యం.. చాలా మంది వీటితో బిర్యానీ, పలావ్ చేస్తుంటారు. ఈ బియ్యం తినడం మంచిదేనా తెలుసుకోండి.

ఏదైనా స్పెషల్‌గా తినాలంటే చాలా మంది బిర్యానీ, పలావ్ తింటారు. ఇవి నార్మల్ బియ్యం కంటే సన్నగా, పొడుగ్గా ఉంటుంది. అయితే, ఈ బియ్యంలో ఎక్కువగా డైటరీ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటాయి. బియ్యంలో ఎక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటాయి. బాస్మతి రైస్‌లో తక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్‌ని కలిగి ఉంటాయి. 50, 58 మధ్య గ్లైసెమిక్ లెవల్స్‌తో బాస్మతి బియ్యం తక్కువ నుండి మధ్యస్థ గ్లైసెమిక్ సూచిక ఆహారం. బాస్మతి బియ్యంలో ఎక్కువ స్థాయిలో ఫైబర్ ఉంటుంది. డైటరీ ఫైబర్ ఎక్కువగా తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించొచ్చు. చర్మం, జుట్టుకి.. బాస్మతి బియ్యంలో ఆరోగ్యకరమైన చర్మం, జుట్టుని ప్రోత్సహించే పోషకాలు ఉన్నాయి. ఇందులోని బి విటమిన్స్, జింక్ మెరిసే చర్మం, ఆరోగ్యకరమైన జుట్టుకి హెల్ప్ చేస్తుంది.





గుండె ఆరోగ్యం.. బాస్మతి బియ్యంలో సహజంగా సంతృప్త కొవ్వులు, కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన హృదయనాళ పనితీరుకు దోహదం చేసే కార్డియో ప్రొటెక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. దీంతో గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

యాంటీ ఆక్సిడెంట్స్.. బాస్మతి రైస్‌లో విటమిన్ సి, విటమిన్ ఇ వంటి యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి బాడీలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ని బ్యాలెన్స్ చేస్తుంది. కణాలను రక్షించడంలో, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని యాంటీ ఆక్సిడెంట్స్ కీ రోల్ పోషిస్తాయి.

జీర్ణక్రియకి మంచిది.. బాస్మతి బియ్యంలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ప్రేగు కదలికలని ప్రోత్సహించి మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇది శరీరం నుండి వ్యర్థాలను జీర్ణం చేసి తొలగించడానికి, ముఖ్య పోషకాలను పొందడానికి హెల్ప్ చేస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు కూడా దూరమవుతాయి.

బరువు తగ్గడం.. బరువు తగ్గడంలో బాస్మతి బియ్యం హెల్ప్ చస్తాయి. బాస్మతి రైస్‌లోని ఫైబర్ బాడీలో నెమ్మదిగా కలిసిపోతుంది. దీంతో ఎక్కువసేపు నిండుగా ఉంటుంది. రోజంతా తక్కువ తినడానికి హెల్ప్ చేస్తుంది. బాస్మతి బియ్యంలో తక్కువ కేలరీలు ఉంటాయి. కాబట్టి, బరువు తగ్గాలని ట్రై చేస్తే బాస్మతి రైస్ బెస్ట్ ఆప్షన్.

అలర్జీలు ఉండవు.. బాస్మతి బియ్యం తింటే ఎలాంటి అలర్జీలు ఉండవు. అలర్జీ ప్రతిచర్యలకు కారణమయ్యే అవకాశం తక్కువగా ఉంటుంది. కాబట్టి, ఎలాంటి ఇబ్బంది లేకుండా తినొచ్చు. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# బ్లాక్‌హెడ్స్ తగ్గాలంటే.. బొప్పాయితో ఇలా ..!



చాలామంది అమ్మాయిలు ఎదుర్కొనే సమస్యల్లో బ్లాక్ హెడ్స్ ఒకటి. ఎక్కువగా ముక్కు, గడ్డం దగ్గర, ఛాతీ భాగాలపై బ్లాక్‌హెడ్స్ వస్తూ ఉంటాయి. కాలుష్యం, ఒత్తిడి వంటి కారణాల వల్ల బ్లాక్‌హెడ్స్ ఏర్పడుతుంటాయి. బ్లాడ్‌హెడ్స్‌నూ దూరం చేసుకోవడానికి చాలా మంది ట్రీట్మెంట్స్ తీసుకుంటారు, క్లినిక్‌లకు, సెలూన్‌లకు వెళు_ంటారు. బ్లాక్‌హెడ్స్‌ను తొలగించడానికి కొన్ని సహజమైన మార్గాలు సహాయపడతాయి. ఇంట్లోనే ఎలాంటి ఖర్చు లేకుండా.. ఈ సమస్యను పరిష్కరించవచ్చు.





ముల్తానీ మట్టి, కమల తొక్క.. ముల్తానీ మట్టి, కమల తొక్క పొడిని రోజ్ వాటర్‌తో కలిపి మిశ్రమంలా తయారు చేయండి. దీనితో సున్నితంగా ప్రభావిత ప్రాంతం వద్ద స్క్రబ్ చేయండి. ఆ తర్వాత 5 నుంచి 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత ముఖం చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోండి. ముల్తానీ మట్టి చర్మంలోని అధిక నూనెను పీల్చుకుంటుంది, కమల తొక్కల్లోని విటమిన్ సి. వారానికి రెండు సార్లు చేస్తే.. బ్లాక్‌హెడ్స్ మాయం అవుతాయి. ఇవి చర్మాన్ని కాంతివంతంగా చేస్తాయి, చర్మాన్ని మృదువుగా మారుస్తాయి.



చక్కెర – బాదం నూనె.. అర కప్పు చక్కెరలో రెండు చెంచాల బాదం నూనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మానికి పట్టించి పావుగంట తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. వారంలో రెండుసార్లు ఇలా చేస్తే మంచి రిజల్ట్స్ ఉంటాయి.

తేనె–ఉప్పు.. తేనె, ఉప్పు, నిమ్మరసం మిక్స్ చేసి ముఖంపై స్క్రబ్ చేయాలి. దీన్ని 5 నిమిషాల పాటు ఆరనివ్వండి. నిమ్మరసం మోముపై మురికిని తొలగిస్తే ఉప్పు స్క్రబ్‌లా పనిచేస్తుంది. తేనె చర్మానికి పోషణనిచ్చి మెరిపిస్తుంది. అయిదు నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. వారంలో రెండుమూడుసార్లు చేస్తే సరి. బొప్పాయితో.. బాగా పండిన బొప్పాయి తీసుకొని మెత్తని గుజ్జులా చేసుకోవాలి. అందులో పావుస్పూను శెనగపిండి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్లాక్‌హెడ్స్ ఉన్నచోట అప్లై చేసి 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత చల్లని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చొప్పున క్రమం తప్పకుండా చేయడం వల్ల బ్లాక్‌హెడ్స్ తొలగుతాయి. పచ్చిపాలు కొద్దిగా తీసుకొని వాటితో బ్లాక్‌హెడ్స్ ఉన్నచోట మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఈవిధంగా రోజూ క్రమం తప్పకుండా చేస్తే బ్లాక్‌హెడ్స్ తగ్గుముఖం పడతాయి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# చికెన్‌ని ఈజీగా చిన్న ముక్కలుగా చేయాలంటే ఇలా చేయండి..







చాలా మందికి వంట చేయడమంటే ఇష్టం. కొందరికీ వంట చేయడం ఇష్టమే. కానీ, త్వరగా అయిపోవాలి. ఇప్పుడున్న బిజీ షెడ్యూల్‌లో దేనికి టైమ్ ఉండదు. అందరిని అందుకునేలా ఉండాలంటే త్వరత్వరగా అన్ని పనులు చేసుకోవాలి. అందులో వంట కూడా ఒకటి. మరి అందుకోసం కొన్ని టిప్స్ పాటించాలి. అలాంటి టిప్స్ గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం.





ఉల్లిపాయలు కట్ చేసినప్పుడు.. అదే విధంగా, ప్రతి ఒక్కరు కూడా ఉల్లిపాయలు వాడుతుంటారు. వీటిని కట్ చేయడం, పొట్టు తీయడం కష్టంగా ఉంటుంది. అలా అనిపించినప్పుడు ఉల్లిపాయ మొదలు చివర కట్ చేసి కాసేపు గోరువెచ్చని నీటిలో వేయండి. ఆ తర్వాత కట్ చేయండి. పొట్టు ఈజీగా వస్తుంది. కట్ చేసినప్పుడు నీరు రాదు. కొత్తిమీరని తీయడం.. కొత్తిమీరని చాలా మంది వంటల్లో వాడుతుంటారు. అయితే, దీనిని కట్ చేయడం, ఆకులు తీయడం కష్టంగా ఉంటుంది. దీనికోసం ఓ చిల్లుల గిన్నె తీసుకుని అందులో కొత్తిమీర కాడని పెట్టి లాగండి. కిందకి కాడ వస్తుంది. ఆకులు గిన్నెలో ఉండిపోతాయి. గుడ్లు ఉడికిన తర్వాత వాటి పొట్టు తీయడం చాలా కష్టంగా ఉంటుంది. అయితే, దీనిని ఈజీగా తీయాలంటే కొన్ని ఐస్ క్యూబ్స్ కలిపిన నీటిలో వేయండి. రెండు, మూడు నిమిషాల తర్వాత ఈ గుడ్డు పెంకులు ఈజీగా వచ్చేస్తాయి. చికెన్ బ్రెస్ట్ ఉడికించేందుకు.. చాలా మంది చికెన్ బ్రెస్ట్‌ని ఫ్రిజ్‌లో పెడతారు. దానిని కాసేపు పక్కన పెడుతుంటారు. కానీ, దానిని చల్లగా ఉన్నప్పుడే ముక్కలుముక్కలుగా కట్ చేయండి. దీనిని ఇలా వండితే త్వరగా ఉడుకుతుంది. హ్యాపీగా ఇలా వండుకోవచ్చు. చిన్న చిన్నవే.. ఇలాంటి చిన్నచిన్న చిట్కాలు పాటించడం వల్ల త్వరగా పనులు అవుతాయి. వంట చేయాలన్నా ఇబ్బందిగా అనిపించదు. హ్యాపీగా వంట చేసుకోవచ్చు.

# పౌడర్‌తో స్నానం చేస్తే

స్నానం చేయడానికి చాలా మంది సబ్బుని వాడతారు. అయితే, ఈ సబ్బుల్లో కెమికల్స్ కలుస్తాయి. అలా కాకుండా ఇంట్లోనే నేచురల్‌గా సబ్బుని తయారు చేసి వాడితే మంచి రిజల్ట్స్ ఉంటాయి. ఇందుకోసం పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు. కొన్ని వస్తువులు అవసరమవుతాయి. అన్నీ కూడా ఇంట్లో దొరికేవే. మరి అవేంటో ఇప్పుడు చూద్దాం.

ముందు నుంచి పెసలతో చాలా మంది సున్నిపిండి తయారు చేసేవారు. కానీ, రాను రాను దీనిని వాడడం మరిచిపోయారు. అయితే, ఇప్పుడు, ఈ బాత్ పౌడర్‌కి ముఖ్యంగా కావాల్సింది పెసలు. వీటిని బాగా ఫ్రై చేయాలి. చల్లారక వీటిని పొడిలా చేయాలి. కొద్దిగా రవ్వలా మిక్సీ పట్టండి.

తర్వాత ఓట్స్ కూడా తీసుకోండి. వీటిన బాగా రోస్ట్ చేయండి..చల్లారిన తర్వాత వీటిని కూడా పొడిలా చేయాలి. అయితే, ఇవి ఫ్లేవర్ లేని ప్లెయిన్ ఓట్స్ తీసుకోవాలి. వీటిని వాడడం వల్ల స్కిన్ మృదువుగా మారుతుంది.







ఇప్పుడు అందులో కొద్దిగా రోజ్ వాటర్ పౌడర్ కలపాలి. దీనిని మీరు ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. గులాబీ పూలని తీసుకుని వాటిని నీడలోనే ఆరబెట్టి పొడి చేయండి. ఇది కష్టమనుకుంటే ఆన్‌లైన్‌లో నేచురల్ పౌడర్ తీసుకోండి.

ఇప్పుడు రోజ్ వాటర్ తీసుకోండి. ఈ రోజ్ వాటర్‌ని కూడా మీరే తయారు చేసుకోవచ్చు. అయితే, ఈ రోజ్ వాటర్ తీసుకోండి.

ఇది ఎలాంటి వాసన లేకుండా ఉంటుందని ఫీల్ అవ్వొద్దు. ఇందులో కలిపేవన్నీ ఫ్రెష్‌గా ఉంటాయి. కాబట్టి, చక్కని స్మెల్ ఉంటుంది. ఇందులో జాస్మిన్ ఆయిల్ కూడా యాడ్ చేయొచ్చు.

ఉసిరి పొడిని కూడా వాడొచ్చు. ఇది చక్కని స్క్రబ్‌లా పనిచేస్తుంది. కాబట్టి కొద్దిగా ఉసిరిపొడి తీసుకోండి. ఇది గనుక ఆన్‌లైన్‌లో తీసుకుంటే నేచురల్‌ది తీసుకోవాలి.

ఇప్పుడు ఓ గిన్నె తీసుకుని అందులో కొద్దిగా పెసల పిండి, ఓట్స్ పౌడర్, జాస్మిన్ ఆయిల్, ఉసిరిపొడి, రోజ్ వాటర్ వేసి బాగా కలపాలి. దీనిని స్నానం చేసేటప్పుడు సబ్బులా వాడుకోవచ్చు. అయితే, ఆయిల్స్, రోజ్ వాటర్ కలిపిన స్క్రబ్‌ని ఫ్రిజ్‌లో పెడితే వారం మూడు నెలల వరకూ నిల్వ ఉంటుంది. అయితే, ఆయిల్స్ కలపని పొడిని 4 నుంచి 5 నెలల వరకూ వాడుకోవచ్చు.

# ఈ హెర్బ్‌తో ఇమ్యూనిటీ పెరుగుతుంది..!



రోజ్మేరీ.. సువాసనతో కూడిన అద్భుతమైన మూలిక, దీన్ని తరచుగా వంటకాలు, ఔషధాల్లో ఉపయోగిస్తుంటారు. ఇది మధ్యధరా ప్రాంతానికి చెందినది, కానీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా దీని ఆదారణ పెరుగుతోంది. రోజ్మేరీలో అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇది ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హాని నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. రోజ్మేరీ జీర్ణశక్తిని మెరుగుపరుస్తుందని, జ్ఞాపకశక్తని, ఏకాగ్రతను పెంచుతుందని యాంటీఇన్ఫ్లమేటరీ, క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉంటాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. రోజ్మేరీని మన డైట్‌లో చేర్చుకుంటే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో ఈ స్టోరీలో చూద్దాం.?

అభిజ్ఞా పనితీరు మెరుగుపరుస్తుంది.. అభిజ్ఞా పనితీరు మెరుగుపరుస్తుంది.. రోజ్మేరీ జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను మెరుగుపరుస్తుందని అధ్యయనాలు గుర్తించాయి. ఇది వయస్సు–సంబంధిత అభిజ్ఞా క్షీణత ఉన్న విద్యార్థులకు, వృక్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది.



రోజ్మేరీలో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో మంటను తగ్గిస్తాయి. గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గించడానికి రోజ్మేరీ తోడ్పడుతుంది. రోజ్మేరీ సాంప్రదాయకంగా జీర్ణక్రియను మెరుగుపరచుకోవడానికి ఎక్కువగా వాడుతుంటారు. మీ డైట్‌లో రోజ్మేరీ చేర్చుకుంటే కడుపులో మంట, నొప్పి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు పరిష్కారం అవుతాయి. రోజ్మేరీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాల నుంచి కాపాడుతుంది. శ్వాసకోశను ఆరోగ్యంగా ఉంచుతుంది.. రోజ్మేరీలోని ముఖ్యమైన నూనెలు ఎక్స్‌పెక్టరెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి దగ్గు, జలుబు, శ్వాసకోశంలో శ్లేష్మాన్ని వదిలిచడానికి, రద్దీని తగ్గించడానికి తోడ్పడతాయి. రోజ్మేరీలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. ఇది బ్యాక్టీరియాతో పోరాడటానికి, ఇన్ఫెక్షన్లు నిరోధించడానికి తోడ్పడుతుంది.

రోజ్మేరీ అద్భుతమైన సువాసన.. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. రోజ్మేరీ టీ తీసుకున్నా, వంటలో చేర్చుకున్నా.. ఆందోళన, నిరాశ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది.

చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.. రోజ్మేరీ ఆయిల్‌లో యాంటీమైక్రోబయల్, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. ఈ గుణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి తోడ్పడతాయి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా అడ్డుకుంటాయి.


రోజ్మేరీని మీ ఆహారంలో చేర్చుకుంటే.. కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ముప్పు తగ్గుతుందని అధ్యయనాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా.. పెద్దప్రేగు, రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్లలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడానికి సహాయపడుతుంది. అయితే, ఈ ప్రభావాలను నిర్ధారించడానికి మరిన్ని పరిశోధనలు అవసరం. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.



# ఏ ఫంక్షన్‌కైనా బావుంటాయ్

మనం ఎన్నో పండుగలు చేసుకుంటాం. ప్రతి సారి ఒకే హెయిర్ స్టైల్ అంటే బోర్ కొడుతుంది. కాబట్టి, ఒక్కోసారి ఒక్కో హెయిర్ స్టైల్ మిమ్మల్ని ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంది. అలాంటి హెయిర్ స్టైల్స్ గురించి తెలుసుకుందాం.

జుట్టు మధ్యలో పాపిడి తీయండి. మొత్తం హెయిర్‌ని వెనక్కి తీసి రబ్బర్ బ్యాండ్‌తో టైట్ చేయాలి. రబ్బర్ వేసిన మొత్తం జుట్టుని రబ్బర్ బ్యాండ్ చుట్టూ తిప్పి కొప్పులా చేయాలి. ఈ కొప్పుని పూలు, అందమైన స్టోన్స్‌తో అలంకరించండి. అమ్మాయిలు చక్కగా క్యూట్‌గా కనిపించేందుకు ఈ హెయిర్ స్టైల్ కూడా బావుంటుంది. దీని కోసం జుట్టుని మధ్యలోకి పాపిట తీసి వదిలేసి ఒక్కోవైపు నుంచి తిప్పుతూ వెనక్కి తీసుకురావాలి. ఇలా వెనక్కి వచ్చిన తర్వాత అక్కడ పిన్స్ పెట్టి వదిలేయాలి. ఇది ఎలాంటి వారికైనా అందంగా కనిపిస్తుంది.



సాధారణంగా అందరూ జడని బిగుతుగా అల్లుతారు. కానీ, ఇప్పుడు చెప్పే హెయిర్ స్టైల్‌ని వదులుగా అల్లి పూలతో, పూసలతో అలంకరిస్తే జడ అందంగా కనిపిస్తుంది. ఇలా చేస్తే ఏ ఫంక్షన్‌లో అయినా బావుంటుంది. ఇది చాలా ఈజీగా వేసుకోవచ్చు. టైమ్ లేనప్పుడు దీనిని ట్రై చేయొచ్చు. ఈ హెయిర్ స్టైల్ సింపుల్‌గా ఉండడమే కాకుండా ఇబ్బంది లేకుండా ఉంటుంది. మొత్తం జుట్టుని పక్కకి దువ్వుకుని రబ్బరు బ్యాండ్ వేయాలి. రెగ్యులర్ పోనీ కంటే ఈ సైడ్ పోనిటెయిల్ చూడడానికి చాలా చక్కగా ఉంటుంది. వీటితో మీ ఫెస్టివ్ లుక్ వచ్చేస్తుంది. వీటిని మీరు కాలేజ్‌లో ఫంక్షన్స్, స్పెషల్ అకేషన్స్, పండుగలు ఇలాంటి స్పెషల్ పార్టీస్‌లో తళక్కున మెరిసిపోవచ్చు.




# హరిహర వీరమల్లు కోసం అభిమానుల ఉత్కంఠ

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందిన హిస్టారికల్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు'. జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జులై 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఓవర్సీస్‌లో కొన్ని ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. తాజాగా అక్కడ ఓ టికెట్ బుకింగ్ ఎ÷-లాట్‌ఫామ్ దీని రన్-టైమ్ 2.40 గంటలుగా పేర్కొంది. దీంతో ఈ రన్‌టైమ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో పవన్ సరసన నిధి అగర్వాల్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె అభిమానులతో చిట్‌చాట్ చేస్తూ.. ఈ సినిమాలో ఏ సన్నివేశం ఎక్కువ ఆసక్తికరంగా ఉంటుందో చెప్పారు. ఇంటర్వెల్, పోస్ట్ ఇంటర్వెల్, -క్లైమాక్స్‌లోని సన్నివేశాలు మరింత ఆసక్తిగా ఉంటాయని వెల్లడించారు. దీని విడుదల కోసం ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు.

'హరి హర వీరమల్లు' తనకు దేవుడిచ్చిన బహుమానమని అన్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఏఎం రత్నం నిర్మించిన ఈ చిత్రంలో వీరమల్లు అనే పోరాటయోధుడి పాత్రలో పవన్ కనిపించనున్నారు. ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. ధర్మం కోసం యుద్ధం అంటూ 'హరి హర వీరమల్లు: స్వోర్డ్ అండ్ స్పిరిట్' పేరుతో మొదటి భాగం సిద్ధమైంది. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.

# బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న సాయిపల్లవి

బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఏక్ దిన్. ఈ సినిమాతో స్టార్ నటి సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ- ఇస్తుండగా.. సునీల్ పాండే దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే ఈ సినిమాను నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాను ఆమిర్‌ఖాన్‌తో పాటు- బాలీవుడ్ అగ్ర నిర్మాత మన్సూర్ ఖాన్ నిర్మిస్తున్నాడు. ఆమిర్‌ఖాన్ - మన్సూర్ ఖాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత ఈ సినిమాతో మళ్లీ కలుస్తున్నారు. వీరిద్దరి కలయికలో 2008లో వచ్చిన 'జానే తూ... యా జానే నా' చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది.



# కీరవాణి పితృ వియోగం

## తండ్రి శివశక్తి దత్తా కన్నుమూత




ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఇంట విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి కోడూరి శివశక్తి దత్త మణికొండలోని తన నివాసంలో సోమవారం రాత్రి కన్నుమూశారు. గేయ రచయిత, స్క్రీన్ రైటర్‌గా టాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందారు. శివశక్తి దత్త అసలు పేరు కోడూరి సుబ్బారావు, అక్టోబర్ 8 1932లో కొవ్వూరులో జన్మించారు. టాలీవుడ్ టాప్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళికి శివశక్తి దత్త పెదనాన్న అవుతారు. కళలపై ఆసక్తి ఉన్న ఆయన.. ఇంటి నుంచి వెళ్లిపోయి ముంబయిలోని ఓ ఆర్ట్స్ కాలేజీలో చేరారు. రెండేళ్ల తర్వాత కొవ్వూరుకు తిరిగొచ్చారు. కమలేశ్ అనే కలం పేరుతో చిత్రకారుడిగా పనిచేశారు. ఆ తర్వాత సంగీతంపై ఇష్టంతో గిటార్, సితార్, హార్మోనియం నేర్చుకున్నారు. నాగార్జున నటించిన జానికి రాముడు చిత్రానికి పనిచేశారు. నల్లా నల్లాని కళ్ల' పాట నుంచి ఛత్రపతి మన్నేల తింటివిరా, రాజన్న అమ్మా అవని గతేడాది వచ్చిన హనుమాన్ థీమ్ సాంగ్ వరకూ ఎన్నో హిట్ పాటలకు సాహిత్యం అందించారు. బాహుబలి 1 మమతల తల్లి, ధీవర, బాహుబలి 2 సాహోరే బాహుబలి, ఎన్టీఆర్: కథానాయకుడు కథానాయక, ఆర్ఆర్ఆర్ రామం రాఘవమ్, హనుమాన్ అంజనాద్రి థీమ్, పాటలను ఆయనే రాశారు. శివశక్తి దత్తాకు ముగ్గురు సంతానం. కీరవాణి, కల్యాణి మాలిక్, శివశ్రీ కంచి. ఆయనకు ఒక అన్న, అక్క, నలుగురు తమ్ముళ్లు ఉన్నారు.

# యూఎస్‌లో అట్లీ, అల్లు అర్జున్ సినిమా



విలన్‌గా హాలీవుడ్ నటుడువిల్ స్మిత్ అంటూ ప్రచారం పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురు చూస్తున్న అభిమానులకు బన్నీ సూపర్ అప్‌డేట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. తమిళ దర్శకుడు అట్లీతో తన తదుపరి సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీ షూటింగ్ దాదాపు అమెరికాలో జరుపుకోబోతుంది. ఇప్పటికే అల్లు అర్జున్‌తో పాటు దర్శకుడు అట్లీ- చిత్రయూనిట్ మొత్తం అమెరికాకు చేరుకుంది. ఈ సినిమాలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. విలన్ రోల్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్ నటుడు విల్ స్మిత్‌ను విలన్‌గా తీసుకుబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే అల్లు అర్జున్ సినిమా పాన్ ఇండియా నుంచి ఇంటర్‌నేషనల్ వరకు వెళుతుంది. కాగా ఈ విషయంపై చిత్రబృందం నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం.



# రాజమౌళి..మహేశ్ బాబు కాంబో

సినిమాపై కనిపించని ప్రచారం రాజమౌళితో సినిమా చేస్తున్న హీరోలు మధ్యలో మరో ప్రాజెక్ట్ చేయకూడదు. ఇది జక్కన్న మొదటి రూల్. బాహుబలి సమయంలో ప్రభాస్, ఆర్ఆర్ఆర్ సినిమా చేస్తున్నప్పుడు ఎన్టీఆర్, రామ్ చరణ్ మరో సినిమా చేయలేదు. కాకపోతే గెస్ట్ రోల్ అని చెప్పి జక్కన్న దగ్గర స్పెషల్ పర్మిషన్ తీసుకొని ఆచార్య చేశాడు చరణ్. ఇప్పుడు ఎస్ఎస్ఎంబి29 కోసం మహేశ్ బాబు బల్క్ డేట్స్ ఇచ్చేశాడు. ఈ సినిమా తప్పితే మరో సినిమా చేయడం లేదు. అంతే కాకుండా ఈ సినిమాకు సంబంధించి బయట ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు మహేశ్ బాబు. కానీ మిగతా స్టార్స్ మాత్రం రాజమౌళి రూల్స్ బ్రేక్ చేస్తున్నట్టే కనిపిస్తోంది. మహేశ్‌బాబు తప్ప ప్రియాంక చోప్రా, పృధ్వీరాజ్ సుకుమారన్ సమయం వచ్చినప్పుడల్లా మూవీ మాట్లాడుతునే ఉన్నారు. తాజాగా ప్రియాంక చోప్రా మహేశ్‌బాబు సినిమా గురించి ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'ప్రస్తుతం హాలీవుడ్ సినిమాలతో తీరిక లేకుండా గడుపుతున్నా. కానీ ఇండియాను, హిందీ సినిమాలను చాలా మిస్ అవుతున్నాను. అప్పుడప్పుడు నా సొంత ఇంటికి దూరమయ్యాననే భావన కలుగుతుంటుంది. కానీ ఇప్పుడు ఓ ఇండియన్ ప్రాజెక్ట్ చేస్తున్నాను. ఆ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చారు. గతంలో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా పలు సందర్భాల్లో ఎస్ఎస్ఎంబీ 29 గురించి మాట్లాడారు. రాజమౌళి సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. దాని గురించి ఇప్పుడేం మాట్లాడలేనని అన్నారు. కానీ తాను ఈ సినిమాలో ఏడాది క్రితమే భాగమయ్యాను. అప్పటినుంచి ఈ ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నానని తెలిపారు. కానీ మహేశ్ బాబు మాత్రం జక్కన్న గీసిన గీత దాటడం లేదు. ఎస్ఎస్ఎంబీ 29 గురించి బాబు మాట్లాడిన సందర్భాలు లేవు. లుక్ విషయంలోను లీక్ కాకుండా చాలా జాగ్రత్తగా వ్యవహరించాడు. విదేశాల్లో -ట్రైనింగ్‌కు వెళ్లినా కూడా ఎలాంటి లీకేజీ బయటికి రానివ్వలేదు.

# నటి విద్యాబాలన్ ఆరోగ్య సీక్రెట్



డైట్ ప్లాన్ అనుసరించి బరువు తగ్గా ప్రతి ఒక్క హీరోయిన్ శరీర ఆకృతి విషయంలో చాలా అంటే చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. అందంగా కనిపించడం కోసం జిమ్‌లో గంటల తరబడి వర్కౌంట్‌లు చేస్తారు. అయితే బరువు తగ్గాలంటే జిమ్, వ్యాయామం, కఠినమైన డైట్‌లు తప్పనిసరి అన్న భావనకు బాలీవుడ్ నటి విద్యా బాలన్ ఓ కొత్త కోణాన్ని చూపించారు. 46 ఏళ్ల విద్యా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశ మవుతున్నాయి. కెరీర్ ఆరంభం నుంచి తన శరీర తీరుపై విమర్శలు ఎదుర్కొన్న విద్యా, ఎన్నో డైట్‌లు, జిమ్ సెషన్లు -ట్రై చేసినా అవి తాత్కాలిక ఫలితాలే ఇచ్చాయని గుర్తుచేశారు. కానీ ఆమె అసలు మార్పు మాత్రం జిమ్ మానేశాకే వచ్చిందని వెల్లడించారు. 'నాకు బరువు పెరగడానికి అసలు కారణం కొవ్వు కాదు. అది ఇన్‌ఫ్లమేషన్ (శరీరంలోని వాపు) అని చెన్నైకి చెందిన 'అముర' అనే న్యూట్రిషన్ గ్రూప్ చెప్పారు. ఆ సంస్థ సూచించిన విశిష్టమైన డైట్ ప్లాన్ అనుసరించడంతో, బరువు క్రమంగా తగ్గిపోయింది. అంతేకాదు, ఈ డైట్‌తోపాటు- నన్ను ఏడాది పాటు వ్యాయామం చేయొద్దని సూచించారు. నేను వర్కౌట్ చేయకుండా, జిమ్‌కి కూడా వెళ్లకుండా బరువు తగ్గాను. ఇప్పుడు ఎవరైనా నన్ను చూస్తే.. ఎంత స్లిమ్ అయిపోయావ్ అంటు-న్నారు. నేను పాటించిన డైట్ విధానం అందరికీ సరిపోదు. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా ఉంటు-ంది. అందుకే శరీర అవసరాలు గౌరవించాలి' అంటూ తన అనుభవాన్ని పంచుకుంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,